ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఫిబ్రవరి 5, 2026 | సంపుటి - 22 | సంచిక 132 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

- ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి
- అవగాహన కోసం షార్ట్ ఫలిమ్స్ తీస్తా
- క్యాన్సర్ దినోత్సవంలో చిరంజీవి



**హైదరాబాద్,ఫిబ్రవరి4(నినాదం):**

క్యాన్సర్‌పై అందరిలోనూ అవగాహన రావాలని అగ్రనటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు.శరీరంలో వచ్చే మార్పులు గమనించాలని.. నిర్లక్ష్యం చేయకూడదని చిరంజీవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరూ జీవనశైలిలో మార్పులు చేసుకుని ఆరోగ్యకరమైన వాటిని తినాలని చిరంజీవి అన్నారు.

▸▸తరువాయి 2లో..



## యూపిలో ముగ్గురు అక్కాచెల్లెళ్ల బలవన్మరణం

6

- మరణశాసనం రాసిన కొరియన్ గేమ్
- ఆన్‌లైన్ గేమ్‌కు బానిసలై ఆత్మహత్య

**లక్నో, నినాదం:**

ఉత్తర ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఆన్‌లైన్ కొరియన్ గేమ్ ముగ్గురు అక్కాచెల్లెళ్ల ప్రాణం తీసింది. ఆన్‌లైన్ గేమ్ ఆడవద్దని తల్లిదండ్రులు మందలించటంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లు 9వ అంతస్తు నుంచి కిందకు దూకి ప్రాణాలు తీసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి 2.30 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది.

## మరో బీహార్‌లా ఆంధ్రప్రదేశ్

- రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ, నినాదం:**



ఎపి మరో బీహార్ లా మారుతోంది.. రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది ' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం విజయవాడ ఎంబివికె లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యిందని అన్నారు. నిన్నటి రోజున తిరుపతి యూనివర్సిటీలో జరిగిన ఘటన అత్యంత దారుణమన్నారు.

5

## పోలీసుల తీరుపై ప్రజాప్రయోజన వ్యాజ్యం

- ఏపీ హైకోర్టు ఆగ్రహం




**అమరావతి, నినాదం:**

ఏపీ రాష్ట్రంలో నిందితులను రోడ్లపై నడిపిస్తున్న పోలీసుల తీరుపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితులను బహిరంగంగా రోడ్లపై తిప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ఇది నిందితుల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. నిందితులను రోడ్లపై నడిపించటాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది.

5

## భయపెడుతున్న హెచఐవీ మరణాలు

- తెలంగాణను మించిన ఏపీ
- ఐటీ రంగంలో విస్తృతంగా వైరస్

**అమరావతి, (నినాదం):**

తెలుగు రాష్ట్రాల్లో హెచఐవీ ముప్పు మరోసారి ఆందోళన కలిగిస్తోంది. గడిచిన ఐదేళ్ల ఈ వైరస్ బారిన పడి మృత్యువాత పడిన వారి సంఖ్య టెన్షన్ పెట్టిస్తోంది. ఈ విషయంలో తాజాగా కేంద్రం వెల్లడించిన గణాంకాలు షాక్‌కు గురి చేస్తున్నాయి. 2020–2024 మధ్య ఐదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో 44,140 మంది హెచఐవీ బాధితులు మరణించారని కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు.




## బిజెపి అభ్యర్థులకు బూస్ట్

### ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్

6

**హైదరాబాద్, నినాదం:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు.



## కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### 15 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఈ

8

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 4 (నినాదం) :**

కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో రంగారెడ్డి రేంజ్ యాంటీ కరప్షన్ బ్యూరో (ఎసిబి) డి.ఎస్.పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బుధవారం సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి తమ కంప్యూటర్ ఆపరేటర్ ద్వా కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి ఓ కాంట్రాక్టర్ వద్ద 40 లక్షల డిమాండ్ చేసి పట్టుబడ్డారు.

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

- తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు

2

**హైదరాబాద్,ఫిబ్రవరి 4(నినాదం):**

పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!

- శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా!
- ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2



## ముగ్గురు మంత్రులకు ఖమ్మం ప్రతిష్టాత్మకం

6 వివరాలు

- ప్రచారంలో ముందున్న మంత్రి పొంగులేటి
- విభేదాలు రాకుండా జాగ్రత్త పడ్డ అమాత్యులు



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ముగ్గురు మంత్రులకు ప్రతిష్టాత్మకంగా మారాయి, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మలలు తమ ప్రాంతాల్లో పట్టుకోసం యత్నిస్తున్నారు. మంత్రి పొంగులేటి ప్రచారం ముందున్నారు. మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ముగియడంతో పోటీలో ఉండే అభ్యర్థుల లెక్క తేలింది. చివరి రోజు ఆయా పార్టీలు తమ క్యాండేట్లకు బీ ఫామ్స్ అందజేయగా, టికెట్ ఆశించి భంగపడిన పలువురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మిగిలిన వారు రెబల్స్ గా మారి బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలకు ఆయా పార్టీల గుర్తులు ఇవ్వగా, ఇండి పెండెంట్లకు ఆఫీసర్లు గుర్తులు కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక రాఝకీయాలు వేడెక్కాయి.

# వాళ్లకు డిపాజిట్లు రాకూడదు



## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు ఓటెయ్యొద్దు

## సన్నబియ్యం తీసుకున్న వారంతా కాంగ్రెస్‌కు ఓటేయాలి

- మీ జాతికే నువ్వు జాతిపితవి .. తెలంగాణకు కాదు
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా
- మిర్యాలగూడ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

2

**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి4(నినాదం):**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీ లకు డిపాజిట్లు రావని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ప్రజా దీవెన - ప్రగతి బాటలో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన,పలు అభివృద్ధి పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా వివక్ష చూపడం లేదన్నారు. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లను పేదలకు ఇస్తామని చెప్పారు. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యతను తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు.

## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు

- కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, నినాదం:**

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆరఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు.

2

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట



- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం



- ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సీఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్

2

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 4(నినాదం):**

తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు.

## సీఎం చంద్రబాబుతో పవన్ భేటీ

- రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చ
- వైసీపీ రాజకీయాలను తిప్పికొట్టడంపై దృష్టి

2

**అమరావతి,ఫిబ్రవరి4(నినాదం):**

ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు వారిద్దరూ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు, పవన్ మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను వైకాపా రెచ్చగొడుతోందని.. ఆ కుట్రలను ఎదుర్కొనేందుకు, ఆ పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీనికోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.



## ఏపీలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

- అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
- ప్రజలను మభ్యపెడుతున్న బాబు
- తిరుమల నెయ్యిలో జంతువుల కొవ్వు అంటూ దుష్ప్రచారం
- దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
- కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు అభ్యంతరకరం
- వైసీపీ అధినేత, ఏపీ మాజీ సిఎం జగన్



వివరాలు 2

# క్యాన్సర్‌పై అవగాహనే ముఖ్యం

భవిష్యత్తులో క్యాన్సర్‌పై అవగాహన కోసం తాను షార్ట్‌ఫిల్మ్‌లు తీయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు చిరంజీవి చెప్పారు. అది తన బాధ్యత అని అన్నారు. అందరూ జాగ్రత్తగా ఉంటూ ఈ మహమ్మారిని తరిమికొట్టాలన్నారు. గతంలో నా స్నేహితుడు ఒకరు క్యాన్సర్ బారిన పడితే వెంటనే గమనించి వైద్యం తీసుకున్నాడు. దాన్ని నివారించగలిగాం. ఇప్పుడు పదేళ్ల నుంచి హాయిగా ఉంటున్నాడు. శరీరం చెప్పే మాట అందరూ వినాలి. నాకు క్యాన్సర్ రాదులే అని నిర్లక్ష్యం చేయకూడదు. మన అలవాట్లు, వాతావరణం, వంశపారంపర్యంగా కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మొదటి దశలోనే దాన్ని గుర్తిస్తే 90 శాతం తగ్గించుకునే అవకాశాలు ఉన్నాయి. అమ్మాయిలకు చిన్న వయసులోనే వ్యాక్సిన్‌లు వేయిస్తే కొన్నిరకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడొచ్చు. మహిళలు కూడా జాగ్రత్తగా ఉండాలి. వ్యాక్సిన్‌లు తీసుకోవాలి.

# పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేయడంపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమే. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయింది. మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని తేలిపోయింది. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదు. పట్టపగలే పది మంది బీఆరఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ క్రుషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆరఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కషి చేస్తోంది. కొన్నివర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు.

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

హైదరాబాద్, నినాదం:

తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశ వ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.



# వాళ్లకు డిపాజిట్లు రాకూడదు

**బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు ఉందా..**

గత ప్రభుత్వం నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీ (SLBC) పనులను పూర్తిగా పక్కన పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నల్గొండ ప్రజలు విషపు నీరు తాగడానికి కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టామని.. అదే సమయంలో దురదృష్టవశాత్తూ 8 మంది చనిపోయారని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులు ఆగితే మామ అల్లుళ్లు దావత్‌లు చేసుకున్నారని ఆరోపించారు. నల్గొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్‌కు అసలు ఓటు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు.

**ఎర్రవెల్లి, జన్వాడ ఫామ్‌హౌస్‌లు**

**ప్రజలకు ఇస్తారా..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ కు నోటీసులు ఇస్తే.. జాతిపితకు నోటీసులు ఇస్తారా? అని ప్రశ్నిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలకు ఆయన జాతిపిత కావచ్చు.. కానీ ప్రజలకు ఆయనతో ఏం పని అని మండిపడ్డారు. నేరాలు, ఘోరాలు చేస్తే పోలీసులు ముసుగు వేసి పట్టుకుని వస్తారని.. హరీశ్ రావు, కేటీఆర్‌లను కూడా ముసుగు వేసి పట్టుకుని రావాల్సిందని అన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే తెలంగాణ జాతికి ఇచ్చినట్లుగా చెబుతున్నారని, అలా అయితే ఎర్రవెల్లి , జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇస్తారా అని ప్రశ్నించారు. వేల కోట్లు కొల్లగొట్టిన సొమ్ములో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు అన్నీ అనుభవించారని.. కానీ తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా? అని ధ్వజమెత్తారు. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతారు కానీ.. కేసీఆర్ ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# చిత్తూరుకు 6న వైఎస్ షర్మిల రాక

చిత్తూరు , నినాదం: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 6వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు చెప్పారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన ఆ పార్టీ నేత టిక్కీ రాయల్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అంచెలంచెలుగా మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మ గాంధీ పేరిట కొనసాగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యాత్ర జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా వైఎస్ షర్మిల 6వ తేది ఉదయం పలమనేరులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని రైతులతో మాట్లాడతారన్నారు. మధ్యాహ్నం గంగాధరనెల్లూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతు కూలీలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.


**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**NANDYALA - SANJEEV NAGAR**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **05.05.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H.No.25-427 F,
R.S. Road, Revenue Ward No 25,
Nandyala, Nandyal District,
Andhra Pradesh State, Pin - 518501.
Phone No - 08514220210, 09188903068, 08138912039.
Email id : mgnan2302@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise



**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**ADONI**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **05.05.2026** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Elevated Ground Floor, H.No.21/2-149,
Beside Nirmal Talkies, Municipal Main Road, Adoni, Kurnool District,
Andhra Pradesh State, Pin - 518301.
Phone No - 08512220101, 09188903083, 08138912167.
Email id : mgado2887@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


# మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!



**ఏదులాపురం, నినాదం:**

"రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.

రావణ కాష్టాన్ని పారద్రోలారు..

రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.

పార్టీ రంగులు చూడబోం..పేదరికమే ప్రామాణికం

సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.

పెద్ద కొడుకుగా బాధ్యత నాది..

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.

డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పండి

ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## పాముకు పాలు పోశాం.. అది విషం కక్కింది!

**బీఆర్ఎస్ 'రంగుల' మోసాలపై పొంగులేటి నిప్పులు**

**ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?**

**కల్లూరు గడ్డపై 'గులాబీ' గూండాయిజం సాగనివ్వం!**

కల్లూరు : "అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని అసమర్థులు.. ఇప్పుడు రంగురంగుల కండువాలు వేసుకుని మాయ మాటలతో వస్తున్నారు. గతంలో మనం ఒక వ్యక్తిని నమ్మి గెలిపించుకుంటే.. పాముకు పాలు పోసినట్లు అయ్యింది. ఆ పాము ఇప్పుడు విషం కక్కుతోంది!" అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తారు. బుధవారం కల్లూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో ఆయన ప్రసంగం విపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.

సొల్లు పురాణాలు చెప్తే సరిపోతుందా?

వార్డుల్లోకి వస్తున్న బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. "మీ దగ్గర ఎమ్మెల్యే లేడు, మంత్రి లేడు, పోనీ నిధులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి లేడు. మరి ఏముందని ప్రగల్భాలు పలుకుతున్నారు? ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు స్పష్టంగా చెప్పండి" అని సవాల్ విసిరారు. మభ్యపెట్టే మాటలు, సొల్లు పురాణాలు చెప్పి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తే కల్లూరు ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

చందాలకి.. దందాలకి ఇక సెలవు!

గత ప్రభుత్వంలో సాగిన చందాల, దందాల రాజకీయాలకు ఈ గడ్డపై ఇక స్థానం లేదని మంత్రి స్పష్టం చేశారు. విపక్ష నాయకులు, వారి తొత్తులు అహంకారంతో మాట్లాడుతున్నారని, వారి అహంకారాన్ని అణిచివేయాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. "ఇది నా గడ్డ.. నా ఊరు. ఇక్కడ పుట్టి పెరిగిన వాడిగా చెప్తున్నా.. అభివృద్ధి చేసే సత్తా నాకుంది. చేతకాని వారు పగటి కలలు కంటున్నారు" అని ఎద్దేవా చేశారు.

అసమర్థులకు బుద్ధి చెప్పే విప్లవం..

20కి 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీఆర్ఎస్ అసమర్థతకు చరమగీతం పాడాలని మంత్రి పిలుపునిచ్చారు. నాయకులు రానక్కర్లేదని, ప్రజలే ఒక విప్లవంలా కదిలి హస్తం గుర్తుకు ఓటు వేసి విపక్షాల అడ్రస్ గల్లంతు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# ఏపీలో జంగిల్ రాజ్యం నడుస్తోంది : జగన్

**గుంటూరు,ఫిబ్రవరి 4(నినాదం):**

సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు.వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు. కేంద్ర ల్యాబ్లు ఎలాంటి జంతువుల కొవ్వు లేదని రిపోర్ట్ ఇచ్చాయి. సీబీఐ అదే విషయాన్ని సుప్రీం కోర్టుకి రిపోర్ట్ ఇచ్చింది. తప్పు చేసి ఉంటే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి పేర్లు సీబీఐ ఎందుకు చేర్చలేదు. సీబీఐ వాళ్లకు క్లీన్ చిట్ ఇచ్చింది. అసలు సీబీఐ విచారణ కావాలని సుప్రీమ్ కోర్టును కోరిందే వైవీ సుబ్బారెడ్డి. చంద్రబాబు, లోకేష్, పవన్లు చెంపలేసుకుని క్షమాపణ కోరాలి.


पंजाब नैशनल बैंक punjab national bank ...the name you can BANK upon!

SAMB, చెన్నై, 4వ అంతస్తు, PNB టవర్ నెం.46-49, రోయపెట్ హై రోడ్, Ch-14. మెయిల్: zs8341@pnb.bank.in, ఫోన్: 044-28112261-90

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు సాధారణ ప్రజానీకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి తేది: 20.05.2024 న దిగువ తెలిపిన రుణగ్రహీతల యొక్క రుణగ్రహీతలు/ తనఖాదారు(ల)కు డిమాండ్ నోటీసు జారీ చేసినారు మరియు తదుపరిగా డిఫాల్ట్‌ను కొనసాగించినందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులను ఆస్తి 1 తేది: 10.10.2025న (లాంఛనప్రాయంగా స్వాధీనం) చేసుకొన్నారు. ఆస్తి 2 మరియు 3: 25.08.2025 (లాంఛనప్రాయంగా స్వాధీనం)

ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని దిగువ తెలిపిన రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల నుండి పంజాబ్ నేషనల్ బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయి మొత్తం రూ.113,69,00,969.45 (రూపాయలు నూట పదమూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వందల అరవై తొమ్మిది మరియు పైసలు నలభై ఐదు మాత్రమే) పూర్తి చెల్లింపు వరకు తేది.01.05.2024 నుండి వర్తింపుతో దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పైన తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉందో అది అలా" "ఏది ఎలా ఉంటే అది అలా" మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే పద్ధతిపై తేది: 21.02.2026న విక్రయించబడును.

రుణగ్రహీత/ తనఖాదారు/ ప్రమోటర్లు :

1. మెస్సర్స్ గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.6-బి, టిడిపి కార్యాలయం ప్రక్కన, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
2. శ్రీ టి.వి.సందీప్ కుమార్ రెడ్డి, తండ్రి. శ్రీ టి.సుబ్బరామిరెడ్డి, ఇం.నెం.8-2-331/2/ఎ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
3. శ్రీమతి టి.ఇందిరారెడ్డి, భర్త. శ్రీ టి.సుబ్బరామిరెడ్డి, డైరెక్టర్ - రాజీవ్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్. ఇం.నెం.6-3-249/5/ఎ, రోడ్డు నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
4. శ్రీమతి టి.సరితారెడ్డి, భర్త. శ్రీ టి.వి.సందీప్ కుమార్ రెడ్డి, ఇం.నెం.8-2-331/2/ఎ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034.
5. శ్రీ పూర్ణచంద్ర రావు పోపూరి, డైరెక్టర్ - రాజీవ్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్. డోర్ నెం.6-3-1090, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్ 500082.
6. మెస్సర్స్ రాజీవ్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బి-1, టిఎస్ఆర్ టవర్స్, డోర్ నెం.6-3-1090, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్ 500082.
7. మెస్సర్స్ శివదేవి అర్బన్ ప్రాప్రర్టీస్ లిమిటెడ్, బి-1, టిఎస్ఆర్ టవర్స్, డోర్ నెం.6-3-1090, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజీగూడ, హైదరాబాద్ 500082.
8. మెస్సర్స్ ఇందిరా కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, 6-3-249/5/ఎ, రోడ్ నెం.1, బంజారా హిల్స్, హైదరాబాద్-500082.

**తనఖాపెట్టిన ఆస్తి వివరణ**

**ఆస్తి 1: రుణగ్రహీత పేరు మెస్సర్స్ గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్:** మెస్సర్స్ ఇందిరా కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (2808 చ.గ.లు) స్వంతమైన నెల్లూరు మండలం మరియు జిల్లా-524001, నెల్లూరు బిట్-2, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో గల సర్వే నెం. 1239/సి (ఎ 0-10 సెంట్లు), 1240/ఎ (ఎ. 3-43 సెంట్లు), 1240/బి (ఎ. 0-08 సెంట్లు), 1241 (ఎ. 4-31 సెంట్లు), 1242/ఎ (ఎ. 3-37 సెంట్లు), 1242/బి (ఎ. 0-32 సెంట్లు) మరియు 1243 (ఎ. 3-39 సెంట్లు) లచే కవర్ చేయబడిన ఇందులో ఎ. 2-741/2 సెంట్లు ఔటర్ రింగ్ రోడ్ వినియోగం కోసం ప్రభుత్వం భూమి సేకరించింది మరియు మిగిలిన ఎ. 1-363/4 సెంట్లు 351 అంకణాలు లేదా 2808 చ.గ.ల ఖాళీ భూమి, ఎ. 15-00 సెంట్ల విస్తీర్ణానికి కొరుమాగని వెస్ట్ ల్యాండ్ మొత్తం విస్తీర్ణం గల ఆస్తి యావత్తు.

**రిజర్వు ధర: రూ. 9,24,21,000/- బయానా: రూ. 92,42,100/-**

**ఆస్తి 2: రుణగ్రహీత పేరు మెస్సర్స్ గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్**

1. దిగువ తెలిపిన ఆస్తులు (క్ర.సం. 1 నుండి 31) 4 ఎకరాలు 38 గుంటల విస్తీర్ణంలో చటాన్‌పల్లి గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద కలదు. **లాట్-1**

| క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో | క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 464/e | 0 | 5 | 17 | 481/ruu | 0 | 6 |
| 2 | 465/e | 0 | 25 | 18 | 486 | 0 | 8 |
| 3 | 466/e | 0 | 2 | 19 | 486 | 0 | 8 |
| 4 | 481/e | 0 | 9 | 20 | 487 | 0 | 4 |
| 5 | 482/e | 0 | 2 | 21 | 487/ru | 0 | 6 |
| 6 | 488/e | 0 | 9 | 22 | 488/ru | 0 | 6 |
| 7 | 486 | 0 | 8 | 23 | 493/E | 0 | 1 |
| 8 | 488 | 0 | 6 | 24 | 481/u | 0 | 7 |
| 9 | 487/uu | 0 | 7 | 25 | 484/ee | 0 | 6 |
| 10 | 488/ru | 0 | 6 | 26 | 481/Ru | 0 | 7 |
| 11 | 493/u | 0 | 2 | 27 | 484/ee | 0 | 6 |
| 12 | 484 | 0 | 7 | 28 | 488/u | 0 | 6 |
| 13 | 487 | 0 | 4 | 29 | 493/e | 0 | 1 |
| 14 | 486/E | 0 | 9 | 30 | 481 | 0 | 7 |
| 15 | 487/Ee | 0 | 7 | 31 | 488/Ruu | 0 | 6 |
| 16 | 493 | 0 | 1 | | మొత్తం : 4 ఎకరాలు 38 గుంటలు | | |

2. దిగువ తెలిపిన ఆస్తులు (క్ర.సం. 1 నుండి 12) 6 ఎకరాలు 14 గుంటల విస్తీర్ణంలో దుశకల్ గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా వద్ద కలదు. **లాట్-2**

| క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో | క్ర. సం. | సర్వే నెం. | విస్తీర్ణం ఎకరాలలో | విస్తీర్ణం గుంటలలో |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 205 | 0 | 15 | 7 | 165/U | 0 | 21 |
| 2 | 205/E | 0 | 16 | 8 | 180 | 0 | 13 |
| 3 | 180/Aa | 0 | 5 | 9 | 179 | 0 | 22 |
| 4 | 179/Aa | 0 | 7 | 10 | 345/E | 2 | 34 |
| 5 | 192 | 0 | 10 | 11 | 182/E | 0 | 10 |
| 6 | 193 | 0 | 10 | 12 | 183/Aa | 0 | 11 |
| | | | | | మొత్తం : 6 ఎకరాలు 14 గుంటలు | | |

**లాట్ 1 & 2: రిజర్వు ధర: రూ. 21,33,00,000/- బయానా: రూ. 2,13,30,000/-**
**(లాట్ 1, 2లో తెలిపిన ఆస్తులు విడిగా విక్రయించబడవు)**

**ఆస్తి 3: రుణగ్రహీత పేరు మెస్సర్స్ గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్:**
70 ఎకరాలు మరియు 38 గుంటల విస్తీర్ణంలోని దుశకల్ గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లాలోని దిగువ తెలిపిన ఆస్తి (క్ర.సం. 1 నుండి 27) వద్ద ఖాళీ భూమి యావదాస్తి. **లాట్-3**

| క్ర. సం. | సర్వే నెం. | మొత్తంవిస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) | క్ర. సం. | సర్వే నెం. | మొత్తంవిస్తీర్ణం (ఎకరాలు-గుంటలు) |
|---|---|---|---|---|---|
| 1 | 345 | 2-34 | 15 | 207/A | 10-22 |
| 2 | 346 | 2-12 | 16 | 242/A | 2-10 |
| 3 | 345/U | 2-34 | 17 | 347/15 | 0-10 |
| 4 | 347/1 | 2-33 | 18 | 137/AA | 0-07 |
| 5 | 347/2 | 1.18 | 19 | 138 | 1-16 |
| 6 | 347/3 | 0-20 | 20 | 241/AA | 1-25 |
| 7 | 347/3 | 8-22 | 21 | 210/U | 1-20 |
| 8 | 206/A | 7-31 | 22 | 346/A | 0-16 |
| 9 | 184/EE | 0-03 | 23 | 241/A | 3-11 |
| 10 | 241/AA | 1-25 | 24 | 206/EE | 3.-36 |
| 11 | 181 | 0-8 | 25 | 204/A | 3-10 |
| 12 | 208/A | 0-05 | 26 | 242/E | 3-10 |
| 13 | 120/A | 0-35 | 27 | 242/Aa | 3-09 |
| 14 | 206/AA | 3-36 | | మొత్తం : 70 ఎకరాలు 38 గుంటలు | |

**లాట్ -3: రిజర్వు ధర : రూ.105,36,00,000/- బయానా : రూ.10,53,60,000/-**

పైన తెలిపిన ఆస్తులకు ఏవైనా బ్యాంకుకు తెలిపిన రుణ భారములు : లేవు

| | |
|---|---|
| బయానా డిపాజిట్ కొరకు ఆఖరి తేది | తేది.20.02.2026 సా.5.00 గం.లకు లేదా ఆలోగా |
| అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తుల తనిఖీ | 13.02.2026 |
| ఇ-వేలం తేది మరియు సమయం | 21.02.2026 ఉ॥ 11.00గం॥ - సా॥4-00 గం॥లకు |
| బిడ్డు గుణాంకములు (కనీస బిడ్డు పెంపుదల విలువ): రూ. 2,00,000.00 | |
| సంప్రదించు వ్యక్తి | ఎస్‌హెచ్. రంజిత్ సి.జి - చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి మొబైల్ నెం. 8585013434 |

**SARFAESI చట్టం 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) క్రింద చట్టబద్ధ అమ్మకపు ప్రకటన**

**నియమ నిబంధనలు** : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడి అమ్మకం ఉండును. 1) సదరు ఆస్తులను "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" "ఏది ఎలా ఉందో అది అలా" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. 2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారికి తెలిసిన సమాచారం మేరకు తెలుపబడినవి. కానీ అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. 3) అమ్మకం వెబ్‌సైట్ https://www.baanknet.com వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా 21.02.2026న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 వరకు దిగువ సంతకముదారుచే నిర్వహించబడును. 4) అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు https://www.baanknet.com, & www.pnbindia.in. ను రెఫర్ చేయగలరు.

తేది.04.02.2026
ప్రదేశము: చెన్నై
అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, SAMB, చెన్నై, (సెక్యూర్డ్ క్రెడిటార్)


# అంబటి వ్యాఖ్యలు అప్రజాస్వామికం

**కర్నూలు, నినాదం:**

వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు సీఎంపై చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామికమని కేడీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అంబటి వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానని, సీఎం అనే గౌరవం లేకుండా మాట్లాడితే ప్రజలు చూస్తు ఊరుకోరని విష్ణువర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. కల్తీ నెయ్యి కేసులో వైసీపీ నాయకులు దోషులుగా తేలారని, అందుకే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు వీరిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబటి రాంబాబు తక్షణమే సీఎంకు క్షమాపణ చెప్పాలని విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

కిందిస్థాయిలో తెదేపా, జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టేలా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా చంద్రబాబు, పవన్ ప్రాథమికంగా చర్చించినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నాక ఇద్దరి మధ్య సమావేశం మొదలైంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సున్నితమైన అంశాలపై విపక్షం రెచ్చగొట్టే ప్రయాత్నాలు, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికలు, నియామక పదవులు, కూటమి పక్షాల సమన్వయం, వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టడంపై చర్చించనున్నట్లు సమాచారం.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్లు తెలుస్తోంది. తిరుమలకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్న నేపథ్యంలో.. వారి మనోభావాలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే గతంలో సీఎం మాట్లాడటం, విచారణకు ఆదేశించడం, అలాగే ఈ అంశంపై సుప్రీం కోర్టుకు పలువురు వెళ్లగా సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటై ఈ వ్యవహారంపై విచారించడం జరిగింది.



## స్థానిక పరిస్థితుల దృష్ట్యా కలసి వచ్చే పార్టీలతో సిపిఐ పార్టీ పొత్తు

**సిపిఐ పార్టీ ఖమ్మం జిల్లా సహాయక కార్యదర్శి జంబుల జితేందర్**

**మధిర, ఫిబ్రవరి 4 (నినాదం):**

మధిర బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ప్రసంగించిన ఖమ్మం జిల్లా సిపిఐ పార్టీ సహాయక కార్యదర్శి జమ్ముల జితేందర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న వార్డులలో బి ఆర్ ఎస్, సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో ముఖ్య భూమికను సిపిఐ పోషిస్తుంది. కావున మధిరలో టిఆర్ఎస్ కూటమి అభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రజలను కోరుతున్నామని చెప్పడం జరిగింది.




## మధిర మున్సిపాలిటీ పై మరోసారి గులాబీ జెండా రెపరెపలాడుతుంది

**మధిర, ఫిబ్రవరి 4 (నినాదం):**

మధిర బి ఆర్ ఎస్ పార్టీ ఆఫీసులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మధిర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, మధిర మున్సిపాలిటీలో కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, పట్టణంలో కరెంటు, త్రాగునీరు కష్టాలు లేకుండా చేసింది కేసీఆర్ పాలనలోనే అని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కన్నా ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో రోడ్లను ప్రజలకు ఇబ్బందికరమైన రీతిలో తవ్వారని, ఆరోగ్యారంటీలను అటకెక్కి ఇచ్చారని, మధిర పట్టణ పేదలకు ఎందుకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మధిర పట్టణంలో ప్రతి వార్డులో 100 ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చి, భట్టి ప్రజలను ఓట్లను అడగాలని , నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉండి చేయకుండా మున్సిపల్ ఎన్నికల టైం లోనే ఎందుకు హడావుడి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని మల్లు భట్టి విక్రమార్కలు సూటిగా ప్రశ్నించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మధ్యలో టిఆర్ఎస్ పార్టీకి రావటం ఖాయమన్నారు. మధిర మున్సిపాలిటీలో కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మధిరలో ప్రజలకు ట్యాంకు బండితో పాటుగా పార్కులు, ఓపెన్ జిమ్ సెంటర్లను, ఇండోరియం స్టేడియం లాంటి ఆహ్లాదకరమైన వాతావరణన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. పాత కూరగాయల మార్కెట్ వద్ద అన్ని హక్కులతో ఇంటిగ్రేటెడ్ వేజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఆలోచించి మధిరలో టిఆర్ఎస్ కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రజలను కోరుతున్నామని చెప్పడం జరిగింది.



## సెట్పల్లి గ్రామ సిబ్బందికి పలు వస్తువులను పంపిణీ చేసిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు

**ఆర్మూర్, ఫిబ్రవరి 4 ( నినాదం):**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సెట్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు, జి.పి.సిబ్బందికి బుధవారం రోజున స్థానిక సర్పంచ్ పెగడ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ బడే సాయిరాం, వార్డు సభ్యులు, కార్యదర్శి కారోబార్ చేతుల మీదుగా జిపి పారిశుద్ధ కార్మికులకు, జిపి సిబ్బందికి మాస్కులు, గ్లౌజులు, నూనె, సబ్బులు పలు ఇతర వస్తువులను అందజేశారు. జిపి సిబ్బందికి పలు వస్తువులను అందించడం పట్ల జిపి పారిశుద్ధ కార్మికులు, జి పి. సిబ్బంది, నూతన పాలకవర్గ సభ్యుల పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## మధిర నిస్సి హరిని అనాధాశ్రమంలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

**మధిర, ఫిబ్రవరి 4 (నినాదం):**

ఖమ్మం జిల్లా మంత్రి, అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను బుధవారం ఉదయం మధిర నిస్సి హారిణి అనాధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాల రామారావు, 11వ డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబు, 12వ డివిజన్ అధ్యక్షుడు గద్దల విజయ్, ఎస్సీ కాలనీ కాంగ్రెస్ నాయకులు కొమ్ము మస్తాన్, రెడ పంగి ఏసు, గద్దల కిట్టు, పార్శిపు రంజిత్, 12వ వార్డు యూత్ నాయకులు గద్దల తేజ, గద్దల అఖిల్, పవన్, నందిపాటి చిన్నబాబు, గద్దల వెంకటేష్, మారపోగు పండు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తుమ్మల యుగంధర్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని చెప్పడం జరిగింది.

## ఆదర్శ పాఠశాల ప్రవేశం కోసం దరఖాస్తుల స్వీకరణ

**చింతపల్లి , ఫిబ్రవరి 4 (నినాదం)**



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రవేశం కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ అముల్ జమల్ అస్త్రా తెలిపారు.2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 100 సీట్లు, ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ నెల 28 తేదీ లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు.ఏప్రిల్ 19 న ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు.

# ప్రజలను, అధికారులను మోసం చేసే వ్యక్తికి మేయర్ అయ్యే అర్హత ఎక్కడిది?

**కాంగ్రెస్ పార్టీ కేవలం కమీషన్ల కోసమే రాజకీయాలు చేస్తుంది**

**బీజేపీ గెలిస్తే ప్రతి రూపాయి ప్రజల శ్రేయస్సు కోసమే ఖర్చు చేస్తాం.. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్**

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 4 (నినాదం)**

మున్సిపల్ పన్నులు చెల్లించకుండా ప్రజలను, అధికారులను మోసం చేసిన వ్యక్తికి మేయర్ అయ్యే అర్హత ఎక్కడిదని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రశ్నించారు. బుధవారం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా మున్సిపల్ అధికారులను మేనేజ్ చేస్తూ పన్ను బకాయిలు చెల్లించని నరేందర్ రెడ్డి, ఇప్పుడు ఎన్నికల్లో పోటి చేయడానికి తప్పనిసరి పరిస్థితుల్లో రూ.8.16 కోట్ల బకాయిలను చెల్లించారని అర్వింద్ పేర్కొన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డిపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. ఈ భారీ మొత్తాన్ని కట్టించిన ఘనత బీజేపీదేనని ఆయన స్పష్టం చేశారు. పన్నులు కట్టకుండా ఇందూరు ప్రజలను మోసం చేసిన ఇలాంటి వ్యక్తులు మేయర్ పీఠంపై కూర్చుంటే, రేపు మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని డివిజన్లను వ్యాపారమయం చేస్తారని ఆందోళన వ్యకం చేశారు. మేయర్ పదవి కోసం ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారో, గెలిచిన తర్వాత అంతకంటే ఎక్కువ మొత్తంలో ప్రజల నుంచి వసూలు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నైతిక విలువలు లేని అభ్యర్థులను బ్యాలెట్ ద్వారా శిక్షించాలని ఆయన కోరారు. హిందుత్వం అనేది కేవలం ఎన్నికల నినాదం కాదని, అది మా డీఎన్ఏలోనే ఉందని ఆయన స్పష్టం చేశారు.



కేవలం ఎన్నికలు రాగానే బీజేపీకి హిందుత్వం గుర్తుకు వస్తుందన్న కాంగ్రెస్ అభ్యర్థుల ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం కమిషన్ల కోసమే రాజకీయాలు చేస్తుందని, దానికి సిద్ధాంతాల పట్ల చిత్తశుద్ధి లేదని అర్వింద్ ఆరోపించారు. బీజేపీ ఎన్నడూ హిందుత్వాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోలేదని, అది తమ జీవన విధానమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీది హిందూ వ్యతిరేక విధానమని, అందుకే తాను ఆ పార్టీలో చేరలేదని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి కంటే సోనియా గాంధీ తమ కుటుంబానికి అత్యంత సన్నిహితురాలని అర్వింద్ గుర్తు చేసుకున్నారు. వ్యక్తిగతంగా సోనియా గాంధీ తో మా కుటుంబానికి మంచి సంబంధాలు ఉన్నప్పటికి కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న హిందూ వ్యతిరేక విధానాల వల్లే నేను ఆ పార్టీకి దూరంగా ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీ పట్ల అంకిత భావం ఉన్న నేతలకు మాత్రమే టికెట్ల కేటాయింపులో పెద్ద పీట వేశామని ఆయన పేర్కొన్నారు. గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారికి ఈ సారి టికెట్లు నిరాకరించామని ఆయన కుండ బద్దలు కొట్టారు. పార్టీలోకి ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన 11 మందిలో కేవలం ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించామని వెల్లడించారు. కేవలం పార్టీ మారినంత మాత్రాన టికెట్లు దక్కవని, తమ తమ డివిజన్ల లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమించిన వారిని మాత్రమే అభ్యర్థులుగా ఎంపిక చేశామని ఆయన వివరించారు. బీజేపీ తిరస్కరించిన నేతలను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుని టికెట్లు కట్టపెట్టడం హాస్యాస్పదమన్నారు. బీజేపీ గెలిస్తే వచ్చే ప్రతి రుపాయి ప్రజల శ్రేయస్సు కోసమే ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు. నగరంలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రనకు శాశ్వత పరిష్కారాలు చూపుతామని, అన్ని వీధుల్లో స్ట్రీట్ లైటింగ్, రోడ్ల మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులున్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష





**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 4 (నినాదం) :**

మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ ఏర్పాట్ల గురించి కమిషనర్ దిలీప్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ గురించి ఆరా తీశారు. గోప్యతను పాటిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ముద్రణ జరిపించాలని, పోలీసు భద్రత మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తయిన మీదట వివరాలు ఎక్కడ కూడా బయటకు వెల్లడి కాకుండా చూడాలని, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ముద్రణ అనంతరం సాఫ్ట్ కాపీలను పూర్తి స్థాయిలో హార్డ్ డిస్క్ నుండి కూడా తొలగించేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం క్రిమినల్ చర్యలు చేపడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాలెట్ పత్రాల ముద్రణ విషయంలో ఎంతో అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. కాగా, పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాలను మరోమారు క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు అదనంగా పోలింగ్ సిబ్బందిని కేటాయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన వెంటనే గట్టి బందోబస్తు మధ్యన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ సెంటర్ కు తరలించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్**

**మధిర, ఫిబ్రవరి 4 (నినాదం):**




మధిర మున్సిపాలిటీ ఫిబ్రవరి 11వ తారీకున నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని వివాదాలకు దూరంగా ఉంటూ అందరూ సహకరించాలని అన్నారు సిఐ రమేష్. బుధవారం మధిర మున్సిపాలిటీ జిలుగుమాడు హైస్కూల్ నందు నిర్వహించిన 1,8, వార్డుల మున్సిపల్ ఎన్నికల అవగాహన సదస్సులో సిఐ రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా 1,8, వార్డులలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువతతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఎలాంటి గొడవలు, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసు శాఖకు సహకరించాలని, ఎన్నికల సమయంలో చట్టాన్ని గౌరవిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిఐ రమేష్ సూచించారు. అదే విధంగా మధిర టౌన్ ఎస్ఐ కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, గొడవలకు ప్రేరేపించి నా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలని, ప్రజలందరూ సమన్వయం పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించేందుకు సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోర్ట్ ప్రసాద్, హోంగార్డు మధు, కానిస్టేబుల్ సైదులు పాల్గొన్నారు.

## డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**ఓటీపీలు మెసేజ్‌ల పట్ల జాగ్రత్త వహించండి డి.ఎస్.పి రవీంద్రారెడ్డి**





**మణు గూరు ఫిబ్రవరి 4 (నినాదం):**

గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఓటీపీలు మెసేజ్లు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల కాలంలో సైబర్ మోసాలు ఎక్కువగా ఉన్నాయని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సింగరేణి కాలరీస్ కార్మికులతో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మనకు తెలియని వ్యక్తులు వాట్సప్ ద్వారా చాటింగ్ చేయడం మెసేజ్లు పంపించడం ఆ తర్వాత లింకులు పెట్టడం రకరకాలు సైబర్ మాసాలు సమాజంలో విపరీతంగా పెరిగిపోయాయని ఆయన స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లు పంపించే ఓటీపీలు మెసేజ్లు లింకులు ఓపెన్ చేస్తే మీ బ్యాంకులో నగదు మొత్తం ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. సైబర్ మోసగాళ్లు డిజిటల్ మోసాలకు ఆన్లైన్ పద్ధతిలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం సింగరేణి జిఎం దుర్గం రామచంద్ర మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తున్నట్లు గుర్తుతెలియని మెసేజ్లు ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. అసలు సైబర్ క్రైమ్ అనేది సామాన్య వ్యక్తులు చేసేది కాదని అది కేవలం ఉన్నత చదువులు చదివిన యువకులే కంప్యూటర్ పూర్తి పరిజ్ఞానం కలిగిన వ్యక్తులే ఇటువంటి సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. నేటి సమాజాన్ని పట్టిపీడించే భూతం సైబర్ మోసాలు, మాదక ద్రవ్యాలు వినియోగాలు పెరిగిపోవడంతో సమాజంలో నేరాలు కూడా పెరిగిపోతున్నట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలు పట్ల యువకులు సింగరేణి కార్మికులు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. సమ సమాజ స్థాపన కోసం రాబోవు కాలంలో యువతే మంచి భవిష్యత్తు ఉండే అవకాశం ఉందని దాన్ని దుర్వినియోగం చేసుకోకుండా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. యువకులు రోడ్డు భద్రతదే కాదు జీవిత భద్రత కూడా పాటించాలని అప్పుడే ప్రతి యువకుడు మహోన్నత వ్యక్తిగా తీర్చి దిద్దుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక డీజీఎం పర్సనల్ రమేష్, ఎస్ ఓ టి జి ఎం చారి, స్థానిక సీఐ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన సదస్సు

మధిర మండల పరిషత్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ రమేష్ మాట్లాడుతూ అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు ఖర్చుల వివరాలపై అవగాహన కల్పించారు.

- మధిర, ఫిబ్రవరి 4 (నినాదం)

## అనారోగ్యంతో కేటీపీఎస్ ఉద్యోగి మృతి..!

**పాలేరు ఫిబ్రవరి 04( నినాదం)**

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ బాస్ (57) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడుకు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. మృతుడు పాల్వంచ కేటీపీఎస్ లో జేపీఏ, ఓడిఎస్ అండ్ టీ ఉద్యోగి గా



పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం కు గురై బాధపడుతూ మృతి చెందాడు. మరో మూడేళ్ల లో పదవీ విరమణ పొందనున్నారు. గ్రామాభివృద్ధి లో కీలక పాత్ర పోషించేవారని స్థానికులు వాపోతున్నారు. ఆయన మృతి వార్త తెలుసుకుని వివిధ శాఖల అధికారులు, స్థానికులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు.నివాళులు అర్పించిన వారి లో సర్పంచ్ ధీరావత్ అశోక్ రాణి చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సోసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, ట్రాన్స్ కో డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామదాసు తదితరులు ఉన్నారు.

ఎడిటోరియల్

# గాడితప్పుతున్న పార్లమెంట్ సమావేశాలు

**పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టడం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్దతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుం టోంది. కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది.**

గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్దతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుం టోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకట నకు సిద్ధంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్సోషల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షిం చేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికా రంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే– వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొం చకూ డదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్– ఇండియా యుద్దాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లువేసి, దేశంలో దించిపోయినా–భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముం దుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక– తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికా లోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్ధతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాల్బ బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందనీ, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూ నిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదిరింపులకు లొంగివుంటే ఎప్పుడో ఒప్పం దం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే..ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటీ కాదు. పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా, జారుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి.

# మరణశాసనం రాసిన కొరియన్ గేమ్

**లక్నో, ఫిబ్రవరి4 (నినాదం): ఉత్తర ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఆన్‌లైన్ కొరి యన్ గేమ్ ముగ్గురు అక్కాచెల్లెళ్ల ప్రాణం తీసింది. ఆన్‌లైన్ గేమ్ ఆడవద్దని తల్లిదండ్రులు మంద లించటంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లు 9వ అంతస్తు నుంచి కిందకు దూకి ప్రాణాలు తీసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి 2.30 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే..**

ఆన్‌లైన్ గేమ్‌కు బానిసలై ఆత్మహత్య
యూపిలో ముగ్గురు అక్కాచెల్లెళ్ల బలవన్మరణం




ఘజియాబాద్‌కు చెందిన 16 ఏళ్ల నిషిక, 14 ఏళ్ల ప్రాచి, 12 ఏళ్ల పఖీ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అన్ని పనులు కలిసే చేసేవారు. కోవిడ్ సమయంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు టాస్క్‌బేస్ట్ కొరియన్ ఆన్‌లైన్ గేమ్ 'కొరియన్ లవర్'కు బానిసలుగా మారారు.గంటలు, గంటలు గేమ్ ఆడుతూ గడిపేవారు. అంతేకాదు.. తమ పేర్లు మార్చుకుని కొరియన్ పేర్లు పెట్టుకున్నారు. గేమ్ అడిక్షన్ కారణంగా స్కూలుకు కూడా సరిగా వెళ్లేవారు కాదు. పిల్లలు పూర్తిగాగేమ్‌కు బానిసలుగా మార టంతో తల్లిదండ్రులకు కోపం వచ్చింది. వారిని ఇకపై గేమ్ ఆడవద్దని మందలిం చారు. దీంతో ముగ్గురూ మనస్తాపానికి గుర య్యారు. గేమ్ ఆడకుండా బతక లేమని భావించారు. ఈ నేపథ్యంలోనే ముగ్గురూ కలిసి చనిపోవాలని నిశ్చయిం చుకున్నారు. మంగళవారం 8పేజీల సూసైడ్ నోట్ రాశారు.రాత్రి 2.30 గంటల ప్రాంతంలో 9వ అంతస్తులో ఉన్న తమ ఎలాట్ కిటికీ నుంచి ఒకరి తర్వాత ఒకరు కిందకు దూకి ప్రాణాలు తీసుకు న్నారు. బిల్డింగ్ దగ్గర పెద్ద శబ్దం రావ టంతో స్థానికులు అక్కడికి వచ్చారు. నేలపై రక్తపు మడుగులో పడి ఉన్న వారిని చూసి షాక్ అయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ముగ్గురిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే వారు చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మాస్ సూసైడ్స్‌పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్కాచెల్లెళ్ల గదిలోకి వెళ్లి పరిశీలించగా అక్కడ సూసైడ్ నోట్ దొరికింది. ఆ సూసైడ్ నోట్‌లో వారు తమ బాధనంతా వివరంగా రాసుకొచ్చారు. తల్లిదండ్రులకు క్షమాపణ సైతం చెప్పారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఏం తేలిదంటే.. ప్రాచీ విపరీతంగా మొబైల్ ఫోన్ వాడేది. ఆమె కారణంగానే మిగిలిన ఇద్దరూ ఆన్‌లైన్ గేమ్ 'కొరియన్ లవర్'కు బానిసలుగా మారారు. చివరకు గేమ్ అడిక్షన్ కారణంగానే ముగ్గురూ ప్రాణాలు కోల్పోయారు.

# ముగ్గురు మంత్రులకు ప్రతిష్టాత్మకం

## ఖమ్మం ప్రచారంలో ముందున్న మంత్రి పొంగులేటి

### విభేదాలు రాకుండా జగ్రత్త పడ్డ అమాత్యులు

**హైదరాబాద్, ఫిబ్రవరి4(నినాదం):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ముగ్గరు మంత్రులకు ప్రతిష్టా త్మకంగా మారాయి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మలలు తమ ప్రాంతాల్లో పట్టుకోసం యత్నిస్తున్నారు. మంత్రి పొంగులేటి ప్రచారం ముం దున్నారు. మున్సిపల్ ఎన్నికలు కీలక దశకు చేరుకు న్నాయి. నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ముగి యడంతో పోటీలో ఉండే అభ్యర్థుల లెక్క తేలింది. చివరి రోజు ఆయా పార్టీలు తమ క్యాండేట్లకు బీ ఫామ్స్ అందజేయగా, టికెట్ ఆశించి భంగపడిన పలువురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. మిగిలిన వారు రెబల్స్ గా మారి బరిలో నిలిచారు. ప్రధాన పార్టీలకు ఆయా పార్టీల గుర్తులు ఇవ్వగా, ఇండిపెండెంట్లకు ఆఫీసర్లు గుర్తులు కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక రాఘకీయాలు వేడెక్కాయి. మంత్రి పొంగులేటి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచార ఉధృతి పెంచారు. ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో ఒక్క చోట మాత్రమే వార్డు కౌన్సిలర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఏదులాపురం 15వ వార్డులో సీపీఎం, బీజేపీ అభ్యర్థులు తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి తమ్మినేని మంగతాయి ఒక్కరే పోటీలో నిలిచారు. దీంతో ఆమె ఎన్నిక ఏకగ్రీవం అయింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వారావు పేట మున్సిపాలిటీల్లో విత్ డ్రాల అనంతరం 106 డివిజన్లు, వార్డులకు 540 మంది బరిలో నిలిచారు. జిల్లాలోని మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు, ఏదులాపురం మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 117 వార్డులకు 922 నామినేషన్లు దాఖలయ్యాయి. స్క్రూట్నీ తర్వాత 787 నామినేషన్లు చెల్లుబాటు





అవుతాయని గుర్తించారు. మధిరలో 22 వార్డులకు 165 దాఖలు కాగా, గడువు ముగిసేసరికి 95 మంది నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. 70 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 19 , బీఆర్ఎస్ తరపున17 , సీపీఎం 3, సీపీఐ 1, జనసేన 5, బీజేపీ 19, స్వతంత్ర అభ్యర్థులు ఆరుగురు పోటీలో ఉన్నారు. కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డులకు మొత్తం 130 మంది నామినేషన్ దాఖలు చేశారు. 58 మంది ఉపసంహరణ చేసుకోగా, 72 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో బీఆర్ఎస్ నుంచి 20 మంది, కాంగ్రెస్ నుంచి 20, బీజేపీ 16, బీఎస్పీ 3, ఇండిపెండెంట్లు 13 మంది పోటీ చేస్తున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో 202 నామినేషన్లు వచ్చాయి. వాటిలో 15వ వార్డు ఎన్నిక ఏకగ్రీవం కాగా, మిగిలిన 31 వార్డుల్లో 108 మంది పోటీలో నిలిచారు.కాంగ్రెస్ తరఫున 30 మంది, బీఆర్ఎస్? 23, సీపీఎం 7, బీజేపీ 24, సీపీఐ 11 వార్డుల్లో పోటీలో అభ్యర్థులను నిలిపాయి. 13 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తున్నారు. సత్తుపల్లిలో 23 వార్డుల్లో స్క్రూట్నీ తర్వాత 124 మంది పోటీలో నిలిచారు. వీరిలో 83 మంది బరిలో ఉండగా, 41 మంది విత్ డ్రా చేసుకున్నారు. కాంగ్రెస్ నుంచి 23, బీఆర్ఎస్ 22, బీజేపీ 22, జనసేన 4, సీపీఐ 2, సీపీఎం నుంచి ఒక్కరు, ఇండిపెండెంట్లు 9 మంది పోటీలో నిలిచారు. వైరా మున్సిపాలిటీలో 20 వార్డుల్లో మొత్తం 155 మంది నామినేషన్లు వేశారు. వీటిలో 75 మంది విత్ డ్రా చేసుకోగా, 80 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఇక్కడ కాంగ్రెస్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గాలు వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు భట్టి వర్గంలో 12 మందికి బీ ఫామ్స్ దక్కగా, మంత్రి పొంగులేటి వర్గంలో ఐదుగురికి, ఎంపీ రేణుకాచౌదరి వర్గంలో ఒకరికి బీఫామ్ ఇచ్చారు. ఒక వార్డులో సీపీఐ అభ్యర్థికి, మరొక వార్డులో సీపీఎం అభ్యర్థికి మద్దతిస్తూ కాంగ్రెస్ తరపున నామినేషన్లు వేయలేదు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లెందు, అశ్వారావు పేట మున్సిపాలిటీల్లో విత్ డ్రాల అనంతరం 540 మంది బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్?లో 60 డివిజన్లకు 354 మంది పోటీలో ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులకు 78 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

## మరో బీహార్‌లా మారుతున్న ఎపి

### రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**విజయవాడ, ఫిబ్రవరి4 (నినాదం):** ఎపి మరో బీహార్‌లా మారుతోంది.. రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది ' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం విజయవాడ ఎంబివికె లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యిందని అన్నారు. నిన్నటి రోజున తిరుపతి యూనివర్సిటీలో జరిగిన ఘటన అత్యంత దారుణమన్నారు. విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేసి కొట్టి హింసించారని పోలీసులు చొరవ తీసుకొని ఉండకపోతే వారిని చంపేసి ఉండేవారని ఆరోపించారు. ఇలాంటి అరాచక పరిపాలన రాష్ట్రంలో ఇంతకుముందెన్నడూ లేదు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మరో బీహార్ లాగా మారిపోతుందన్నారు. రూల్ ఆఫ్ లా అనేది స్థాపించకపోతే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండవు అని అన్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. మోహన్ బాబు యూనివర్సిటీ ఓ సేవా సంస్థ కింద రిజిస్టరయ్యి ఉందని, కానీ కోట్ల రూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేయడమేంటి ? అని ప్రశ్నించారు. ' మీ చేతుల్లోనే ఉందా చట్టం..మీదేనా రాజ్యం' అని ధ్వజమెత్తారు. బౌన్సర్లను యూనివర్సిటీలోనికి ఎలా అనుమతిస్తారు? అని నిలదీశారు. మోహన్ బాబు జీవితంలో విలన్ లాగ ప్రవర్తిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని, తగిన బుద్ధి చెబుతారని వి.శ్రీనివాసరావు హెచ్చరించారు.

# బిజెపి అభ్యర్థులకు బూస్ట్

## ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్

**హైదరాబాద్,ఫిబ్రవరి4(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగా ణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనను న్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈమేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్రబొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన రెడ్డి,బీజేపీ తెలంగాణ శాఖ అధ్య క్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్ని కలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈసందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్‌రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్‌ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో..



'కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి పవన్ కల్యాణ్‌ని కలవడం గౌర వంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా, అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కల్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు' అని తెలిపారు. కాగా,రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు,116 మున్సి పాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగ నుంది.ఆ తర్వాత 13న ఫలితాలను వెల్లడిం చనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243,తెలంగాణ మున్సి పాలిటీలచట్టం 2019 ప్రకారం ఈఎన్నికల ప్రక్రియ కొన సాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకోనున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహ పూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.


# కళారంగ ఘనాపాఠి గరికపాటి

## గరికపాటి రాజారావు జయంతి

**కళలు సామాజిక ప్రగతికి దోహదం చెయ్యాలని, జనాన్ని చైతన్య స్ఫూర్తితో ముందుకు నడిపించాలని, అందుకు కళలు కరదీపికలు కావాలని ప్రతికరణ శుద్ధిగా నమ్మి ఆ లక్ష్య సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి గరికపాటి రాజారావు. కళ ప్రజాచైతన్యం కోసమేనని నమ్మి, జీవితాన్ని కళకే అంకితం చేసిన ప్రజా కళాకారుడు, ప్రజావైద్యుడు రాజారావు.నాటకరంగం ద్వారా ప్రజాకళా రంగానికి దిక్సూచిగా నిలచిన వైతాళికుడు డాక్టర్ గరికపాటి రాజారావు. తెలుగు నాటక రంగంలో అతి నవీన భావాలతో వినూత్న విలువలను ఆవిష్కరించి తెలుగు నాటక దశను, దిశను మార్చి సామాన్య ప్రజల సాంస్కృతిక సైనికుడిలా నిలచిన కళాస్రష్ట ఆయన. ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేసిన ఘనత ఆయనదే.**

గరికపాటి రాజారావు (ఫిబ్రవరి 5, 1915 – సెప్టెంబరు 8, 1963) తెలుగు సినిమా దర్శకుడు, నాటకరంగ ప్రముఖుడు, ఆంధ్ర ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు. ప్రజానాట్య మండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసింది. ఈ నాటక సంఘం ద్వారా అనేకమంది ప్రతిభా వంతమైన కళాకారులు పరిచమయ్యారు. చెప్పికోదగిన వారిలో దేవిక, అల్లు రామలింగయ్య, సంగీత దర్శకులు మోహన్ దాస్, టి.చలపతిరావులు, నృత్యదర్శకుడు వేణుగోపాల్, రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, బుర్రకథ కళాకారుడు షేక్ నాజర్ ఉన్నారు.

రాజారావు 1915 ఫిబ్రవరి 5వ తేదీన రాజమండ్రిలో గరికపాటి కోటయ్య, దేవరా రామలింగమ్మల దంపతులకు జన్మించారు. చిన్నప్పుడే కాకినాడలోని ఆదిభట్ల నారాయణదాసు హరికథకు వెళ్లి, పాటకు తగిన తాళం వేసి తన ప్రతిభను నిరూపించుకుని అభినందనలు పొందారు. చదువుకుంటున్న రోజుల్లో విచిత్ర వేషధారణలో ఆసక్తి చూపించిన రాజారావు, హరిశ్చంద్ర నాటకంలోనూ ఓ వేషం ధరించి పాఠశాల అధ్యాపకుల మెప్పు పొందారు. తరువాత విజయనగరంలో మేనమామ సుబ్రహ్మణ్యం ఇంట చేరి ఎస్ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. రాజారావుకు 15వ ఏటనే నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది. తండ్రి ఉద్యోగం చేసిన సికిందరాబాదు లాలాగూడ వర్క్‌షాపులో చిన్న గుమాస్తాగా జీవనం సాగిస్తూ, పై ఉద్యోగి పీడన భరించలేక దానికి



రాజీనామా చేసి 1937లో మద్రాసు చేరారు. మద్రాసులో ఎల్.ఐ.యం చదువుతున్న రోజులో పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి (పుచ్చలపల్లి సుందరయ్య సోదరుడు) డాక్టర్ రామదాసు ఆయనకు ప్రాణ స్నేహితులు. అలాంటి స్నేహ వాతావరణ ప్రభావం వలన రాజారావు మార్క్సిస్టు రాజకీయ ఉద్యమాలవైపు ఆకర్షితులయ్యారు.

మద్రాసలో చదువుతున్నప్పుడే సహ విద్యార్థులతో కలిసి గుళ్లపల్లి నారాయణ మూర్తి రచించిన విడాకులు నాటకానికి దర్శకత్వం వహించాడు. మద్రాసులో రాజారావు దర్శకత్వంలో ప్రదర్శించిన షాజహాన్ నాటకం సంచలనాన్ని సృష్టించింది. షాజహాన్‌గా ఎస్వీఆర్ సాంబశివరావు, జహనారాగా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు, ఔరంగజేబుగా రాజారావు అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలు పొందారు. ఆ నాటకంలో రాజారావుకు సుప్రసిద్ధ నటుడు రూపశిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి మేకప్ చేయడం విశేషం. మద్రాసులో విద్యార్థులను సమీకరించి భమిడిపాటి బాగుబాగు, గాలి బాల సుందరరావు అపోహ వంటి నాటకాలను ప్రదర్శించారు.

వృత్తి రీత్యా వైద్యుడైన రాజారావు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి విజయవాడలోని పోరంకిలో ప్రజా వైద్యశాల నెలకొల్పి ఫీజులు తీసుకోకుండా మందులు కూడా తనే కొనుగోలు చేసి ఉచితంగా రోగులకు సేవ చేసేవారు. కొంతకాలం రాజమండ్రి లోనూ ప్రజావైద్యశాల నిర్వహించారు.

రాజారావు 1953లో పుట్టిల్లు సినిమాను స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేశారు. పుట్టిల్లు సినిమాలో వివిధ నటులు తమ నటనకు ప్రశంసలందుకున్నా ఈ సినిమా ఆర్థికంగా లాభించ లేదు.దానితో రాజరావు ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలయ్యారు. కానీ వృత్తిరీత్యా వైద్యుడైన రాజారావు సంఘసేవ మాత్రం ఆపలేదు. ఒక్క రూపాయికి వైద్యం చేసిన సేవా తత్పరులు. పేదవారికి ఉచితం వైద్యం చేస్తుండేవారు.

ఆ తరువాత ఈయన 1962లో విడుదలైన ఆరాధన వంటి సినిమాల్లో చిన్నాచితక పాత్రలు కూడా పోషించారు. ఆరాధనలో రాజశ్రీకి తండ్రి షావుకారు పాత్ర వేశారు. జైభవానీ నాటకాన్ని ప్రదర్శించే సమయంలో గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థులయ్యారు. అదే సమయంలో దేవుడుచేసిన మేలు చిత్రాన్ని నిర్మించినా ఆర్థిక కారణాలవల్ల ఆ చిత్రం విడుదల కాలేదు. మానసికంగా కుంగిపోయిన రాజారావు 1963 సెప్టెంబరు 8న మద్రాసులో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494**

# మహిళా సాధికారత' ఓ మాయాజాలమేనా?

## అర్ధరాత్రి ఆమె నడవలేని దేశంలో.. అంకెల గారడీ దేనికి?.. భద్రత లేని ప్రగతి శూన్యం!



నేడు రాజకీయ వేదికల మీద, కార్పొరేట్ ప్రకటనల హోరులో 'మహిళా సాధికారత' అనే పదం ఒక అలంకార ప్రాయంగా, కేవలం వినడానికి ఇంపుగా ఉండే ఒక నినాదంగా మారిపోయింది. అధికార దాహంతో రాజకీయ నాయకులు విసిరే వాగ్దానాలు, తమ వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించుకోవడానికి బహుళజాతి కంపెనీలు చేసే తళుకులీనే ప్రచారాల మధ్య కోట్లాది మంది సామాన్య మహిళల వాస్తవ జీవితం ఇప్పటికీ అంధకారంలోనే మగ్గుతోంది. సాధికారత అనేది ఒక నిరంతర ప్రక్రియే కావచ్చు, కానీ అది కేవలం కాగితాల మీద, వార్షికోత్సవ ప్రసంగాలకే పరిమితమైతే, అది మహిళా లోకానికి చేసే అతిపెద్ద చారిత్రక ద్రోహం తప్ప మరొకటి కాదు. వ్యవస్థాగత మార్పులు లేని, పాతకాలపు పురుషస్వామ్య భావజాలాన్ని ప్రశ్నించని ఏ సాధికారత అయినా కేవలం ఒక ప్రహసనం మాత్రమే అవుతుంది.

సాధికారతకు విద్యే పునాది అని గప్పాలు కొట్టుకోవడం మనకు అలవాటుగా మారింది. నిజానికి విద్య అనేది మహిళకు ఆత్మవిశ్వాసాన్ని, స్వయంప్రతిపత్తిని, సమాజంలోని అన్యాయాలను ఎదిరించే శక్తిని ఇవ్వాలి. కానీ, నేటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు వెనుకబడిన వర్గాల్లో బాలికల విద్య కేవలం నామమాత్రంగానే మిగిలిపోతోంది. అంకెల్లో అక్షరాస్యత పెరుగుతున్నట్లు కనిపిస్తున్నా, ఆ చదువు మహిళలను నిర్ణయాధికారాల్లో భాగస్వాములను చేయలేకపోతోంది. అత్యున్నత విద్యను అభ్యసించిన మహిళలు కూడా వృత్తి జీవితంలోకి వచ్చేసరికి వివక్షను ఎదుర్కోవడం మన వ్యవస్థలోని వైఫల్యానికి నిదర్శనం. కేవలం కొన్ని అక్షర ముక్కలు నేర్పడం సాధికారత అనిపించుకోదు; సమాజంలో సగర్వంగా తలెత్తుకుని బతికే ధైర్యాన్ని, ప్రశ్నించే తత్వాన్ని ఇవ్వడమే నిజమైన చదువు అని మనం గుర్తించాలి.

ఆర్థిక స్వతంత్రం లేని మహిళకు స్వేచ్ఛ అనేది ఒక అందని ద్రాక్ష మాత్రమే. ఉద్యోగాల్లో సమాన పనికి సమాన వేతనం లభించకపోవడం, ఆస్తి హక్కుల్లో నేటికీ కొనసాగుతున్న వివక్ష, ఆర్థిక వనరులపై పురుషుల ఆధిపత్యం మహిళలను నిరంతరం పరాధీనులుగానే ఉంచుతున్నాయి. స్వయం సహాయక బృందాల పేరుతో మహిళల శ్రమను వాడుకుంటున్నారే తప్ప, వారిని ఆర్థిక దిగ్గజాలుగా మార్చే చిత్తశుద్ధి ప్రభుత్వాలకు ఉందా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. రుణ సదుపాయాల దగ్గర నుంచి పని ప్రదేశాల్లో ఎదురయ్యే లైంగిక వేధింపుల వరకు ప్రతి అడుగులోనూ అడ్డంకులు ఎదురవుతున్నప్పుడు, ఆర్థిక సాధికారత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా అనిపిస్తుంది. ఆర్థిక వ్యవస్థలో మహిళా భాగస్వామ్యం గురించి గణాంకాలు వల్లెవేయడం కాదు, ఆమె శ్రమకు సరైన గుర్తింపు, గౌరవం దక్కినప్పుడే మార్పు మొదలవుతుంది.

మహిళా సాధికారత అనేది ఒక వైపు ప్రయోజనం కలిగించే అంశం కాదని తెలిసినా, సామాజిక నిబంధనల పేరుతో మన సమాజం నిరంతరం మహిళల రెక్కలను కత్తిరిస్తూనే ఉంది. పెళ్లి, పిల్లల పెంపకం, ఇంటి చాకిరీ అంతా మహిళల బాధ్యతే అన్నట్లుగా వ్యవహరించే ధోరణి ఇంకా పోలేదు. వృత్తిపరమైన బాధ్యతలు, వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేసుకోవాలని చెప్పే నీతులు కేవలం మహిళలకే ఎందుకు వర్తిస్తాయి? పురుషులు ఇంటి బాధ్యతల్లో, పిల్లల పెంపకంలో సమానంగా భాగస్వాములు కానంత కాలం సాధికారత అనేది ఒక అసంపూర్ణ కలగానే మిగిలిపోతుంది. 'ఇల్లు అలకగానే పండుగ కాదు' అన్నట్లుగా, కేవలం బయటి ప్రపంచంలో మహిళ కనిపిస్తే సరిపోదు, ఇంట్లో కూడా ఆమె శ్రమకు విలువ, ఆమె మాటకు గౌరవం దక్కాలి.

రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం గురించి జరిగే చర్చలన్నీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనా అన్న అనుమానం కలుగుతోంది. చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం దశాబ్దాలుగా పోరాడాల్సి రావడం మన ప్రజాస్వామ్యానికే అవమానం. నిర్ణయాధికారాల్లో మహిళల గొంతు ఎంతవరకు వినిపిస్తోంది అనేది ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అంశం. సురక్షితమైన వాతావరణం కల్పించకుండా, నిజమైన నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించకుండా, కేవలం నామమాత్రపు పదవులతో సరిపెట్టడం సాధికారత అనిపించుకోదు. రాజకీయాల్లో మహిళల ప్రవేశం వ్యవస్థాగతమైన మార్పులకు నాంది పలకాలి తప్ప, అవి వెనుక ఉండి నడిపించే పురుష శక్తులకు ముసుగుగా మారకూడదు. పదవిలో మహిళ ఉన్నా, పెత్తనం పురుషుడిదే అయ్యే 'సర్పంచ్ పతి' సంస్కృతి మన సాధికారతకు పట్టిన దౌర్భాగ్యం.

అన్నింటికంటే ముఖ్యంగా, భద్రత లేని చోట సాధికారత ఎక్కడ ఉంటుంది? అర్ధరాత్రి ఆడది ఒంటరిగా నడిచినప్పుడే స్వాతంత్ర్యం అన్న మహాత్ముని మాటలు నేటికీ నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ప్రతిరోజూ పత్రికల నిండా కనిపిస్తున్న అత్యాచార వార్తలు, వేధింపుల ఉదంతాలు మన నాగరికతను వెక్కిరిస్తున్నాయి. హింస నుండి రక్షణ, చట్టపరమైన తక్షణ మద్దతు, శారీరక స్వయంప్రతిపత్తి లేని మహిళకు ఏ రకమైన సాధికారత ఇచ్చినా అది పేకమేడలా కూలిపోవాల్సిందే. చట్టాలు కఠినంగా పుస్తకాల్లో ఉండటం కాదు, అవి బాధితులకు అండగా నిలవడంలో బాధ్యతాయుతమైన వ్యవస్థ అవసరం.

మహిళా సాధికారత అనేది కేవలం ఒక సింబాలిక్ ఈవెంట్ లేదా వేడుక కాదు. అది వ్యవస్థాగతమైన అసమానతలను, పురుషస్వామ్య అహంకారాన్ని ప్రశ్నించే ఒక సామాజిక విప్లవం కావాలి. మహిళల మీద పెట్టుబడి పెట్టడం అంటే అది ఒక కుటుంబం మీద లేదా ఒక దేశ భవిష్యత్తు మీద చేసే పెట్టుబడి అని పాలకులు గుర్తించాలి. నినాదాల హోరు ఆపి, వాస్తవాల పునాది మీద, సమానత్వపు వెలుగులో మహిళల భవిష్యత్తును నిర్మించడమే నేటి తక్షణ అవసరం. లేదంటే 'సాధికారత' అనే పదం చరిత్ర పుటల్లో అతిపెద్ద అబద్ధపు అలంకారంగా, అణచివేతకు ఒక గౌరవప్రదమైన ముసుగుగా మిగిలిపోతుంది. మార్పు అనేది చట్టాల్లోనే కాదు, సమాజంలోని ప్రతి వ్యక్తి ఆలోచనలో రావాలి. అప్పుడే నిజమైన సాధికారత సిద్ధిస్తుంది.

**–వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ 9848559863**



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

### ఓటర్ల వివరాలు వెల్లడించిన ఈఆర్ఓ శంకర్ సింగ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ అస్సెంబ్లీ నియజకవర్గంలో బుధవారం అన్నీ రాజకీయ పార్టీ పతినిధులోతో ఈఆర్వో శంకర్ సింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాగంగా ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) 2026 ాజూవషెఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ) 2026 గురించి వివరించారు. 045 కుత్బుల్లాపూర్ అస్సెంబ్లీ నియజకవర్గంలో మొత్తం ఓటర్లు 7,47,787 ఉన్నారని వారిలో పురుషులు ఓటర్లు 3,88,825, మహిళా ఓటర్లు 3,58,797 ఉన్నట్లు పేర్కొన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 165 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో డి. శంకర్ సింగ్,, 045 కుత్బుల్లాపూర్ అస్సెంబ్లీ నియజకవర్గం, ప్రమీల ఏ ఈ ఆర్ ఓ , గాజులరామారం, కె. సునీత ఏ ఈ ఆర్ ఓ జీడిమెట్ల, దిండిగల్, బాచుపల్లి, కొంపల్లి ఏ ఈ ఆర్ ఓ లు పాల్గూన్నారు. వీరితోపాటు ఆర్. గిరిబాబు, ఎలెక్షన్ సూపరింటెండెంట్ తోపాటు ఎన్నికలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీ బాలాజీ లేఅవుట్‌లో ఉన్న ప్రిస్టీన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ ప్రత్యేక సమావేశంలో స్థానిక సమస్యలు, అపార్ట్‌మెంట్ అభివృద్ధి పనులపై నివాసితులతో చర్చించి, వాటిని త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రావుల పృధ్వి, పాపాన్ని కృష్ణ, మంజునాథ్ పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కాప్రా, ఫిబ్రవరి 4 (నినాదం) :** నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ ఫేజ్-1 ఓం శాంతి బిల్డింగ్ గల్లీలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్ రావు, కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, గోవింద రెడ్డి, చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

### జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి

**వికారాబాద్, ఫిబ్రవరి 4(నినాదం):** ఎన్నికలు సామరస్యంగా పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి , ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు.



అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలను వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చే వరకు పోరాటం ఆగదు

### ఆస్కాని మారుతి సాగర్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే వరకు తమ యూనియన్ పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ భవనంలో కుత్బుల్లాపూర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుగ్రీవుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మారుతి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇప్పించగలిగామని ఆయన గుర్తు చేశారు. 103 జీవో వచ్చినప్పటికీ కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో ఎన్ని యూనియన్లు ఉన్నప్పటికీ, ప్రెస్ క్లబ్ భవనం అనేది జర్నలిస్టులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ



ఇచ్చారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు వర్తించేలా, మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు శివాజ్, ఉద్దండాపురం వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, సందీప్, శివ, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ ఉదయ్‌తో పాటు పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో భారీ ఫ్లాగ్ మార్చ్

**వికారాబాద్, ఫిబ్రవరి 4(నినాదం):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ ఆదేశాల మేరకు మునిసిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలనే లక్ష్యంతో వికారాబాద్ పట్టణంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోలీసులుమంగళవారం భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, సమస్యాత్మక ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె రఘు కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక



శక్తులు తలదూర్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు 24గంటలు అందుబాటులో ఉంటుందని, ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది.
ఈ ఫ్లాగ్ మార్చ్‌లో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏ ఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం):** అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పేర్కొన్నారు. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ ధర్మారెడ్డి కాలనీ లో అంతర్గత సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ధర్మారెడ్డి కాలనీ లో 14 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మా కాలనీ లో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసిన చేసిన మైనంపల్లి హనుమంతరావు కు కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వీరేందర్ రావు, జనరల్ సెక్రెటరీ సూర్య, శ్రీధర్,శాస్త్రి, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ యాదవ్,భాస్కర లక్ష్మీ, రమాదేవి,రాధిక,అంజన,సునీత,శ్యామల, సీతా రామ్, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,లడ్డు, శ్రీనివాస్ గౌడ్, దిడ్ల స్వామి,వెంకటేశ్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ భవన్‌లో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయవద్దు



**అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం):** వెంకటాపురం కొత్త బస్తి లోని అంబేద్కర్ భవన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నీ ఏర్పాటుకు నిరసనంగా అంబేద్కర్ భవనం ముందు నిరసన దీక్ష చేపట్టారు. అంబేద్కర్ అసోసియేషన్ మరియు తమిళ్ సంఘం వారు కలిసి ఆవేదన నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవన్ చిన్న మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని, చిన్నచిన్న ఫంక్షన్లకు అందుబాటులోఉండి, పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తున్న నేపథ్యంలో ఈ దీక్షను చేపట్టామని వారు తెలిపారు .ఆస్పత్రి వద్దు కమ్యూనిటీ హాల్ ముద్దు .అనే నినాదాలతో కమ్యూనిటీ హాల్ గా కొనసాగించాలని ప్లే కార్డ్స్ తో దీక్ష చేపట్టారు. అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు అక్కడి చేరుకొని పరిస్థితులను ఆరా తీశారు. పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని డిసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్ కుమార్ ,ఎం రమేష్ ,రాజు ,నిమ్మ కృష్ణారెడ్డి, శరన్ గిరి, ప్రేమ్ కుమార్, రామానుజన్, సురేష్, సెల్వ రాజు, సెంథిల్ కుమార్ ,శేఖర్, ఫ్రాన్సిస్, మునిరాజు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం సహాయాన్ని అందించండి





### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10వ తరగతి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లు అందించేందుకు అవసరమైన కుల, ధృవీకరణ పత్రాల నమోదు విషయంలో ప్రభుత్వ, ప్రైవేటల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఈఓ విజయ కుమారి, ఎల్డిఎం శివ ప్రసాద్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు కోసం ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలని తహాసీల్దార్లను ఆదేశించారు.ఈ ప్రక్రియలో నమోదు నుండి జారీ వరకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద వహించి, అదే విధంగా సంబంధిత తహాసీల్దార్లతో సంప్రదించి ధృవపత్రాల జారీలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్, పోస్టల్ అకౌంట్ తెరిపించడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముందుగా జాప్యంలేకుండా స్థానిక విద్యార్థుల కుల, ఆదాయ ధృవీకరణలు పెండింగ్ లో లేకుండా చూడాలని అదేశించారు. పోస్టాఫీస్ లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరు మీద వంద రూపాలయలతో అకౌంట్ ఓపెన్ చేసి స్కాలర్ షిప్ కొరకు అకౌంట్ వివరాలు అనుసంధానం చేయాలని, ఈ అకౌంట్ తెరవడానికి ఆధార్, ఫోన్ నంబరు ఉంటే చాలని వివరించారు.జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10 వతరగతి విద్యార్థులు అర్హులు మరియు కుటుంబ ఆదాయంరూ. 2.5 లక్షల లోపు ఉండాలాన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణలతో పాటు బోనఫైడ్, పాస్ పోర్టు సైజ్ ఫోటో బ్యాంక్ అకౌంట్/ పోస్టల్ అకౌంట్ కలిగి ఉన్న విద్యార్థులుఈ పాస్ వెబ్ సైట్ https://www.tgepass.cgg.gov.in నందు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సందేహాలకు అదనపు కలెక్టర్ సలహాలు, సూచనలు అందించారు.

## వృద్ధ మహిళ హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన ఏసిపి శంకర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం) :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వృద్ధ మహిళ హత్య కేసును 24 గంటల్లో ఛేదించినట్లు మేడ్చల్ డివిజన్ ఏసీపీ సీ.హెచ్. శంకర్ రెడ్డి బుధవారం దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. దుండిగల్ లోని చర్చి గాగిలాపూర్‌కు చెందిన చిన్నబత్తిని సుశీలమ్మ (85) అనే వృద్ధ మహిళ ఒంటరిగా నివాసం ఉంటుందని తెలిపారు. గతంలో నిందితురాలు పి. కవిత (36), అదే గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, మృతురాలి వద్ద 15 రోజుల పాటు మేస్త్రీ పని చేసినట్లు వెల్లడించారు. 2026 ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో సుశీలమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు కవిత సుత్తెతో తలపై మొది హత్య చేసింది. అనంతరం సుశీలమ్మ వద్ద ఉన్న బంగారు చెవి కమ్మలు, చేతి వేలి ఉంగరాన్ని దొంగిలించి పరారైనట్లు ఏసీపీ వివరించారు. సాంకేతిక ఆధారాలతో నిందితురాలిని గుర్తించి, ఈ నెల 3వ తేదీన రాత్రి 9:30 గంటలకు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితురాలి వద్ద నుంచి ఒక జత బంగారు చెవికమ్మలు, ఒక బంగారు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. దుండిగల్ పోలీస్, సీసీఎస్, ఎస్ఓటీ పోలీసులు బృందాలు గా ఏర్పడి కేసును ఛేదించాయని చెప్పారు. ఈ కేసు దర్యాప్తు లో కీలకంగా మారిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసిన చర్చి గాగిలాపూర్‌కు చెందిన శ్రీకర్ రెడ్డి



ని సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కేసును మేడ్చల్ ఏసీపీ సీ.హెచ్. శంకర్ రెడ్డి పర్యవేక్షణలో దుండిగల్ పోలీస్, సీసీఎస్, ఎస్ఓటీ బృందాలు తక్కువ సమయంలో ఛేదించారు. ఈ దర్యాప్తులో సీసీఎస్ ఏసీపీ వై. నాగేశ్వరరావు, పీ. సతీష్ (దుండిగల్ ఇన్‌స్పెక్టర్), ఎం. బాలరెడ్డి (దుండిగల్ డీఐ), పీ. దాలి నాయుడు (మేడ్చల్ సీసీఎస్ ఎస్ఐ), టి. శంకర్ (మేడ్చల్ సీసీఎస్ ఎస్ఐ), డీఎన్ ఈశ్వర్ (దుండిగల్ ఎస్ఐ) తదితర క్రైమ్ సిబ్బంది సమష్టిగా దర్యాప్తు చేశారు.

## డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కార్పొరేటర్ శంకుస్థాపన

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** మల్కాజిగిరి డివిజన్ లోని బలరాం నగర్ కాలనీలో 83 లక్షల రూపాయల వ్యయం తో బుధవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ జిహెచ్‌ఎంసి అధికారులు, స్థానికులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. బలరాం నగర్ కాలనీలో ఉన్నటువంటి అంతర్గత సిసి రోడ్లకు దాదాపు 48 లక్షల రూపాయలు, డాక్టర్ రమేష్ రెడ్డి చిల్డ్రన్స్ హాస్పిటల్ వద్ద నున్న మెయిన్ రోడ్డుకు 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బలరాం నగర్ లో అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, త్వరలో మరిన్ని కోట్ల రూపాయలతో మురునీటి నివారణకు పనులు చేపట్టనున్నామని తెలిపారు. డివిజన్ లో పలు సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజి లు, నాలా కు సంబందిత పనులను చేపట్టినందుకు స్థానిక కాలనీ వాసులు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రానికి మొదటిసారిగా రానున్న జాతీయ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నితిన్ నబిన్ కి స్వాగతం పలకడానికి కార్పొరేటర్



శ్రవణ్ బీజేపీ నాయకులతో కలిసి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి ర్యాలీగా బయలుదేరి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ నవీన్, రమేష్, సూరజ్ సింగ్, రామ్ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ సింగ్, కిషోర్ సింగ్, వెంకట్రావు, సతీష్ కుమార్, అద్వాయిట్ కుమార్, నందు యాదవ్, మాధవ్, ప్రభు గుప్తా, ఉదయ్, ధనుంజయ్, జంగిత్ యాదవ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### 15 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఈ

**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 4 (నినాదం) :** కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో రంగారెడ్డి రేంజ్ యాంటీ కరప్షన్ బ్యూరో (ఎసిబి) డి.ఎస్.పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బుధవారం సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి తమ కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా 15 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఏసీబీ డిఎస్పి వివరాల ప్రకారం కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి ఓ కాంట్రాక్టర్ వద్ద 40 లక్షల డిమాండ్ చేశారు. సదరు కాంట్రాక్టర్ గత సంవత్సరం కు పైగా అల్వాల్, కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో చెరువులు క్లీన్ చేయడం, మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నారు. ఇందుకుగాను 1.40 కోట్ల



రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ఈ బిల్లులు ఇచ్చేందుకుగాను చిన్నారెడ్డి మొదట 40 లక్షల డిమాండ్ చేశారు. తదనంతరం చర్చల తర్వాత 30 లక్షలకు అంగీకరించారు. ఇందులో భాగంగా మొదటి విడతగా 15 లక్షలు ఇచ్చేందుకు బుధవారం ఒప్పందం కుదుర్చుకున్నారు. బిల్లులు పూర్తిగా అందిన తర్వాత మరో 15 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇదే విషయమై సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. అనుకున్న మేరకు బుధవారం 15 లక్షల రూపాయలు సూపరింటెండెంట్ ఇంజనీర్ తన కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ కుమార్ ద్వారా తీసుకున్నారు. దీంతో ఏసీబీ అధికారులు సదరు అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అప్పుడు, ఇప్పటికీ అతని ఆస్తులు ఏ మేరకు పెరిగాయి అనేదానికైనా కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లింపు కోసం కానీ ఇతర బిల్లుల కోసం ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేస్తే తమను సంప్రదించాలని ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపారు. లంచం తీసుకున్న అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు

**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** సామాజిక న్యాయ(సోషల్ జస్టిస్ డే) దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహాల్లో బుధవారం పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామాజిక న్యాయం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో వ్యాసరచన పోటీలు వకృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక సమానత్వం న్యాయం సాధికారికత తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థుల్లో సామాజిక సమానత్వం సాధికారికత సమన్యాయం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బ్రాహ్మణ యువజన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** బ్రాహ్మణ సేవా వాహిని యూత్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన (ఆదివారం) మల్కాజిగిరి లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బ్రాహ్మణ యువజన మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ హనుమాన్‌పేటలోని బ్రాహ్మణ సేవా వాహిని కార్యాలయంలో బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర అధ్యక్షులు రఘు కిరణాచార్యులు, కమిటి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘు కిరణాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ యువత ముందుకు వచ్చి ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బ్రాహ్మణులకు ఉద్యోగ, విద్యా భద్రత వంటి కీలక అంశాలపై మహాసభలో విస్తృతంగా చర్చించాలని, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలు నిరంతరంగా కొనసాగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించేందుకు సంతకాల సేకరణ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి



పెద్ద సంఖ్యలో యువతీ, యువకులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర అధ్యక్షులు రఘు కిరణాచార్యులు, సీతారామశాస్త్రి, సందీప్ శర్మ, మధుసూదన్, జగన్నాథ్ దేశ్పాండే, ఉమా, ప్రభా, పావని, లక్ష్మీనరసింహాంబ, వసుంధర, కళ్యాణి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో డాక్టర్ సురంజన్ దూకుడు

## 16వ వార్డులో విస్తృత ప్రచారం.. బీఆర్ఎస్ కు ఓటేయండి అభివృద్ధికి సహకరించండి

**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం)**

పేదల డాక్టర్ గా పేరు పొందిన డాక్టర్ సురంజన్ 16వ వార్డు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ సురంజన్ బుధవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయనకు స్థానిక వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ గతంలో టిఆర్ఎస్ పార్టీ ద్వారానే అభివృద్ధి చెందిందని భవిష్యత్తులో జమ్మికుంట పట్టణం అభివృద్ధి చెందాలంటే అది టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నాయకత్వంలో జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని ఇప్పుడు జరిగే ఎన్నికల్లో మున్సిపల్ కార్యాలయం పై ఎగిరేది టీఆర్ఎస్ జెండా అని ఆయన తెలిపారు.





**16వ వార్డు ప్రజలకు అండగా ఉంటా**

అన్నా అని పిలిస్తే నేను ఉన్నాను అంటూ 16 అవార్డు ప్రజలకు అండగా ఉంటానని ఏ సమయంలో కష్టం వచ్చినా నేను వీరికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని డాక్టర్ సురంజన్ తెలిపారు. పేద ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని అభివృద్ధి సంక్షేమం కోసం ఎంత దూరమైనా వెళ్తానని 16 వ వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ఉన్నానని గెలిచిన వెంటనే వార్డు రూపురేఖలు మారుస్తానని ఆయన తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి ఒక అవకాశం ఇవ్వాలని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.

# మెట్ పల్లిలో 'బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన' ప్రత్యేక ప్రదర్శన





**మెట్ పల్లి ఫిబ్రవరి 4 (నినాదం):-**

మహబూబ్ నగర్ జిల్లాలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ హాజరై జరిగిన 'బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన' కార్యక్రమ ప్రత్యేక ప్రదర్శనను బుధవారం మెట్ పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని మరంవాడలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని వార్డుల నుండి సుమారు 500 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఉపన్యాసాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న చంద్రగిరి శ్రీనివాస్

**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం)**

జమ్మికుంట మున్సిపాలిటీలోని 30వ వార్డు లో కాంగ్రెస్ పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రగిరి శ్రీనివాస్‌తో పాటు బుచ్చయ్య, సర్వర్ పాషా, సజ్జు, లింగరావు, నీలం సురేందర్, విక్కీ సందీప్, ఆనంద్‌లు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి పూర్తిగా కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని పేర్కొన్నారు 30వ వార్డ్ లో రవీందర్ రావు ని గెలిపిస్తాం అని వారు ప్రతిజ్ఞ చేసారు అలాగే, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిసారి అసెంబ్లీలో తన గొంతును బలంగా వినిపిస్తున్న నాయకుడని ప్రశంసించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల్లో విజయం సాధించబోతుందని, తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల తరఫున అహర్నిశలు పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చెర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు జమ్మికుంట పట్టణ 30వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి రవీందర్ రావు, సీనియర్ నాయకులు చుక్కా రంజిత్ లింగారావు మద్ది రవికుమార్ మద్ది సంపత్ కుమార్ సహా పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహన

### అభ్యర్థి ఖర్చు లక్ష మించకూడదు...
### ప్రచారాలకు అనుమతి తప్పనిసరి..
### జిల్లా ఎన్నికల పరిశీలకులు జితేందర్ రెడ్డి..

**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం)**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో పోటీచేస్తున్న అభ్యర్థులకు సాధారణ ఎన్నికలపై అవగాహన కల్పించారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పోటీ చేసే అభ్యర్థులు లక్ష మించి ఖర్చు చేయరాదని, ప్రచారం చేసే అభ్యర్థుల వద్ద 10,000 మించి ఉండరాదని వారు వివరించారు. ఏజెంట్ లపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు. పట్టణ సిఐ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వాహనానికి, సౌండ్ బాక్స్ లకు, ర్యాలీలకు కావాల్సిన అనుమతుల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడి, ఆర్ వో లు పలువురు పాల్గొన్నారు.

# హామీలిచ్చి చేతులెత్తేసిన కేసీఆర్

### యాదాద్రి అభివృద్ధి... ధర్మపురి నిర్లక్ష్యం బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు

### మున్సిపల్ ఎన్నికలే ధర్మపురి భవిష్యత్‌ను నిర్ణయిస్తాయి: మంత్రి అడ్లూరి స్పష్టీకరణ





**ధర్మపురి ఫిబ్రవరి 04 ( నినాదం )**

జగిత్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం నవనారసింహ క్షేత్రాలలో ఒకటైన ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయిస్తానని ఎన్నికల సమయంలో ఘనంగా ప్రకటించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ హామీని పూర్తిగా విస్మరించారని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పట్టణంలోని 1వ, 9వ వార్డులతో పాటు పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యాదాద్రి ఆలయ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు వెచ్చించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, శతాబ్దాల చరిత్ర కలిగిన ధర్మపురి ఆలయాన్ని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం బీఆర్ఎస్ పాలనలో సర్వసాధారణమైందని విమర్శించారు.ప్రజల ఆశీస్సులతో గెలిచిన తర్వాత తాను ధర్మపురి అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గత రెండేళ్లుగా కృషి చేస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని పట్టణానికి భారీ నిధులు తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ కావడంతో మిగిలిన హామీల అమలు కొంత ఆలస్యమవుతోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మిగిలిన హామీలను కూడా అమలు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టణంలో గత రెండేళ్లలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. 695 మంది కొత్త రేషన్ కార్డులు మంజూరు పొందగా, 154 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇప్పటికే రూ.7.70 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వందలాది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామని, కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాలకు సాయం అందిందన్నారు. గృహ జ్యోతి పథకం కింద వేలాది కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుతోందని, రైతులకు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. అదేవిధంగా కుల సంఘాల కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, ప్రత్యేక అభివృద్ధి నిధులు, సీఎస్ఆర్ నిధుల ద్వారా పట్టణానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురి అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, వేముల రాజు, ఇందారపు రామన్న ఒజ్జల లక్ష్మణ్ వార్డు కౌన్సిలర్ పోటీదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం





**బుగ్గారం, ఫిబ్రవరి 4 (నినాదం)**

బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన జంగం నరేష్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ బుధవారం రోజు మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ

**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 5న కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో బహిరంగ సభకు హాజరు కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జిల్లా అధికారులతో కలిసి బుధవారం ఏర్పాట్లను పరిశీలించారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్ పరిధిలోని ప్రాంతాన్ని సీఎం సభాస్థలిగా ఎంపిక చేసిన నేపథ్యంలో కలెక్టర్ , సీపీ క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక తదితర వాటి ఏర్పాట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే వారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని అన్నారు. ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు.

# ఇప్పటికైన ఏ పార్టీలో ఉన్నావో తెలుసుకున్నావు

### అభివృద్ధి అంటే.. పక్కింటి కీ కన్నం వేయడం కాదు ..
### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్ళల్ల కట్టే అడ్డం పెట్టడం మానుకో..
### ఎమ్మెల్యే సంజయ్ పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఫైర్



**జగిత్యాల ప్రతినిది ఫిబ్రవరి 4 (నినాదం)**

ఇప్పటికైనా బుద్ధిగా ఉండు... నీ పార్టీ ఏదో ఇప్పటికైనా తెలుసుకున్నామని ఫిరాయింపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నుద్దేశించి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి పేరుతో కాంగ్రెస్తో కలిసి పనిచేస్తున్న నని నియోజకవర్గ ప్రజలను మోసం చేయడమే కాకుండా రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నామని ఫైర్ అయ్యారు. బుధవారం ఇందిరా నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ ఫిరాయించలేదని స్పీకర్ తీర్పు వెలువరించడం ఆయన ఇంకా టిఆర్ఎస్ ఎమ్మెల్యేనని తీర్పు చెప్పారని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇప్పటికైనా ఏ పార్టీలో ఉన్నాడో తెలుసుకొని మసులుకోవాలని హితవు పలికారు. చట్టసభలకు ఎన్నికైన వారు ఎవరైనా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలి. మీ సంసారం చక్కబెట్టుకోకుండా మా సంసారంలో ఎందుకు చీల్చి పెడుతున్నారు అభివృద్ధి అంటే పక్కింటికి కన్నం వేయడమా అన్నారు. 20 నెలల్లో జగిత్యాల శాసనసభ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమిటో చెప్పాలి అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విధానపరమైన నిర్ణయం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో జగిత్యాలలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కెసిఆర్ నిర్ణయించి ప్రతి జిల్లాకు మెడికల్ కళాశాల ఏర్పాటు చేశారన్నారు. అప్పట్లో ఎంపీగా అలియాస్ కి క్రిటికల్ ఏర్పాటు చేయడం ఇవన్నీ విధానపరమైన అభివృద్ధి అని స్పష్టం చేశారు. బ్లడ్ బ్యాంకు లేకపోవడంతో రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని నిధుల సేకరణ కోసం సామాజిక కార్యక్రమం నిర్వహించామన్నారు. శాసనమండలి సభ్యుడుగా గవర్నర్ అధ్యక్షుడిగా బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయించిన అన్నారు. నేడు వందలాదిమంది నిరుపేదలపై భారం తగ్గించిందని జగిత్యాల బ్లడ్ బ్యాంకు సేవలకు గత ప్రభుత్వం తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మంజూరు చేసిన నిధులు ఖర్చు కాకుంటే తిరిగి అవే నిధులు తాను తీసుకువచ్చినట్లు చెప్పరు. గౌరీ శంకర్ ఇన్ఫ్రా కంపెనీ మొదటి టెండర్ కాల్ లొ మూడు శాతం అధికంగా కాంట్రాక్టు దక్కించుకుందన్నారు 14% ఎస్టిమేషన్లు కలుపుతే 14% ఎస్టిమేషన్లో కలుపుతారు అంటే 17% నేరుగా లాభం పొందుతున్నారని దాని వెనుక ఇంకా ఎంత లాభం ఉందో ఇదేనా మీరు సాధించిన అభివృద్ధి అని అన్నారు. పక్కింటికి అన్నం వేయటం బిల్లుల కోసం తాపత్రయం ఏదైనా మీ అభివృద్ధి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాట ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆ ఫలాలు కార్యకర్తలు పొందాలి అని అన్నారు. కానీ ముఖ్యమంత్రితో కలిసి పని చేస్తున్న అని చెప్తున్నారని విమర్శించారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మ ఆదర్శ పాఠశాల 10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ కింద పది కోట్లు ఉపాధి హామీ నిధుల కింద పది కోట్లు మూడు నెలల్లో 30 కోట్లు ఖర్చు చేసినామని స్పష్టం చేశారు. బీసీ మహిళలకు కేటాయించిన చైర్పర్సన్ కేటాయించిన సీటు చట్టంలోని లొసుగులు ఆసరాగా చేసుకుని హక్కులు హరించారన్నారు. బలహీనవర్గాల పట్ల ఉన్న అభిమానం ఇదేనా అని ప్రశ్నించారు ఎమ్మెల్యేగా గెలవక లేకపోయినా నా వంతు బాధ్యతగా బలహీన వర్గాల హక్కులు కాపాడినామని స్పష్టం చేశారు. చట్టంలోని లొసుగులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బలహీన వర్గాలకు కేటాయించిన సీటు వారికే దక్కేలా కృషి చేశామన్నారు. ఊరు రాత్రాగునీటి బావులు తవ్వించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో 25 కోట్లు కేటాయింపజేసి జగిత్యాల ప్రజల దాహార్తి తీర్చేలా ఫిల్టర్ బెడ్ నిర్మాణంతో పాటు ఇంటింటికి నల్ల కనెక్షన్ అందజేయడంతో నేటికీ నిరంతరం నీరు సరఫరా జరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి నిరుపేదకు తోడుగా నిలిచేలా ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా జగిత్యాల లో అంగడి చెట్టు ఈ రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గత మున్సిపాలిటీలో 16 మంది కమిషనర్లుబదిలీ అవినీతి ఆరోపణలతో అప్రతిష్ట పాలు కావడం మీ పాలనకు నిదర్శనం కాదా అని గుర్తు చేశారు. పదివేలు పోరాటం చేసిన కార్యకర్తలను అందరినీ పక్కకు నెట్టి మీరేగా అధికారం చలాయిస్తుందని గుర్తు చేశారు. దీన్నంతా ప్రజలు గమనిస్తున్నారని చెప్పి అన్నారు. ప్రజలు మార్పు కోరేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కాళ్లల్ల కట్టే అడ్డం పెట్టడం మానుకోమని ఇతవు పలికారు. నా కాంగ్రెస్ కుటుంబంలో చిచ్చు పెట్టవద్దని ఇకనైనా పక్కింటికి కన్నం వేసే బుద్ధి మానుకోవాలని జీవన్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశంలో చెప్పు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# దళిత సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

### ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన

**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం)**

దళిత జాతి సంక్షేమం బీజేపీ తోనే సాధ్యమవు తుందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకురాలు కస్తూరి కాంచన పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కిసాన్ నగర్ పరిధిలోని దళిత సెగ్మెంట్ లైన 27,29,30 డివిజన్ లఅభ్యర్థులు అంబాల నవ్యశ్రీ, సోమిడి వేణు ప్రసాద్ లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి నక్క సరిత సుభాషిణి తో కార్యాలయం లో మాట్లాడారు.బీజేపీ సారథ్యం లోని ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం ద్వారా దళిత వర్గానికి జరుగుతున్న లబ్ధిని వివరించాలని సూచించారు. రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పొందుతున్న వారిలో దళిత వర్గాలే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారనే విషయాన్ని ప్రచారం చేయాలని తెలిపారు. కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా కార్పొరేషన్ కు మంజూరైన నిధుల గురించి తెలిపాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. స్థానిక కార్యకర్తలు, ఎన్నికల సన్నాహక కమిటీ సభ్యులు తదితరులతో ఆమె సమావేశమయ్యారు.

# ఔను... వాళ్ళిద్దరూ ఒకటయ్యారు

### నా మద్దతు మొలుగూరి సదయ్యకే..
### కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా..
### కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి తూర్పాటి లింగయ్య..

**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న తూర్పాటి లింగయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న మొలుగూరి సదయ్య కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ ఆశించి కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు తూర్పాటి లింగయ్య మొలుగూరి సదయ్య పోటీపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సదయ్యకు బీఫామ్



ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలని ఆదేశించడంతో విస్తృత ప్రచారం నిర్వహించారు. మొదటినుండి కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ వస్తుందని ఆశించిన తూర్పాటి లింగయ్యకు బీఫామ్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులు నిలబడడం వల్ల ఫలితం తారు మారయ్యే పరిస్థితి ఉందని గమనించిన ఆ వార్డుకు సంబంధించిన ముఖ్య కాంగ్రెస్ నాయకుడు తన రాజకీయ చతురతను ఉపయోగించి తూర్పాటి లింగయ్య సదయ్యతో చర్చించి ఇద్దరినీ ఒప్పించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తూర్పాటి లింగయ్య కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చి సదయ్యకు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు మీడియా ద్వారా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సదయ్య మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తూర్పాటి లింగయ్య తనకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం సంతోషకరంగా ఉందని ఆయన సలహా సూచనలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగ్గని శ్రీనివాస్ మహమ్మద్ సజ్జు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గాసాగర్ పీహెచ్‌సీ తనిఖీ

### జిల్లా ఇమ్యునైజేషన్ అధికారికి సన్మానం

**మెట్ పల్లి ఫిబ్రవరి (నినాదం):–**



జిల్లా నూతన ఇమ్యునైజేషన్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ తాడు నరేందర్ మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గాసాగర్ గ్రామ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ నరేందర్‌కు శాలువాతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్న డాక్టర్ నరేందర్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎలాలా అంజిత్ రెడ్డి, డాక్టర్ శివాని, ఆరోగ్య సిబ్బంది, ముద్దాం నర్సింలు, డాక్టర్ కురి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు...

## అధికారులు సమన్వయంతో పని చేయాలి
### కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ నెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడివట్టం కట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి సెక్టార్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు. దేవాలయాన్ని సుందరంగా అలంకరించాలని, పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి ముమ్మరంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అందించాలన్నారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ సీఎం పర్యటన దృష్ట్యా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా దారి సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

సీఎం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ మహేష్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ నియమావళి
### ఉల్లంఘించిన 18 మందిపై కేసు నమోదు

**కోదాడ, ఫిబ్రవరి 4(నినాదం):** కోదాడలోని కొమరబండ గ్రామంలో 11వ వార్డు ఎలా ఏకగ్రీవం చేస్తారని ఎన్నికల నియమాలను ఉల్లంఘించి రాస్తారోకో నిర్వహించిన కొమరబండ గ్రామానికి చెందిన 18 మందిపై ఎలక్షన్ కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. ఎలక్షన్స్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అల్లలు సృష్టించిన గొడవోలు పడిన వాట్సాప్ గ్రూపులలో రెచ్చగొట్టే విధంగా స్టేటస్ లో పెట్టిన అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## కెమికల్ సేవించిన వ్యక్తి మృతి



**మునుగోడు, ఫిబ్రవరి 4 (నినాదం):** వాటర్ బాటిల్ అనుకొని కెమికల్ సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మునుగోడు నియోజకవర్గ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన గుడ్డేటి రవి (42) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కెమికల్ సేవించి మృతి చెందడం జరిగింది. అతను ఖాళీ సమయంలో మండలంలోని ఎల్లగిరి గ్రామంలో రాత్రి సమయంలో కోళ్ల ఫారం షెడ్డులో విధులు నిర్వహించేవాడు. బుధవారం తెల్లవారుజామున నిద్రలేచి వాటర్ బాటిల్ అనుకోని సర్మోలిన్ అనే కెమికల్ ద్రవణాని సేవించాడు. సేవించిన కొద్దిసేపటి తర్వాత తీవ్ర కడుపు నొప్పి మరియు మంటగా ఉందని అక్కడ సిబ్బందితో చెప్పగా వారు వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉస్మానియా హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. ఈ ఘటనపై మృతుడి అన్న కొడుకు గుడ్ నైట్ లవ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ మాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

## ఆర్డీవో శ్రీనివాసులు



**కోదాడ/ హుజూర్నగర్ (నినాదం):** మున్సిపల్ ఎన్నికలలో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అభ్యర్థులు సహకరించాలని తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా, ప్రచారం నిర్వహించుకోవాలని సూచిం..చారు. అభ్యర్థులు ఎన్నికలకు సంబంధించిన ఖర్చులను తమ లావాదేవీలను నూతనంగా తీసుకుంటా బ్యాంకు ఎకౌంటు ద్వారా జరపాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బండ కవిత, సీఐ,చరమందరాజు, కమిషనర్ శ్రీనివాస్, ఎస్.ఐ బండి మోహన్, డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ చందా శ్రీనివాస రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం..

### • తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం, (నినాదం):** గత వారం రోజుల క్రితం మేడారంలో జరిగిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బుధవారం తిరుగువారం కావడంతో వన దేవతల సన్నిధి భక్త జనసందోహంతో కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదటగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం,ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ కొనసాగుతున్నా తరుణం లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయం లో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.



# ఘనంగా నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ప్రారంభం

**చింతపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం):** మండలంలోని కుర్మేడ్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేవరకొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నమ్మ లాలయ్య,మండల విద్యాధికారి అంజయ్య , స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అనంత రెడ్డి , వింజమూరు జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు నరసింహ రావు , జడ్.పి.హెచ్.ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి , ఉప సర్పంచ్ అనంత పవన్ , మాజీ ఎంపీటీసీలు కుంభం శ్వేతా శ్రీశైలం , ఉప్పు శ్రీశైలం , నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన క్రీడాకారులు ఖో-ఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడాంశాల్లో ఉత్సాహంగా పాల్గొనగా, పి డి.లు జే.చంద్రయ్య, ఐ .జయమ్మ, సి. హెచ్.ఎల్లయ్య, ఎండి.తస్లీమ్, ఎన్. రంగా నాయక్, ఆవుల శ్రీనివాస్, పి. ఇద్దయ్య, ఎండి.రెహానా, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు , తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం



**మహదేవపూర్ ఫిబ్రవరి 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎడపల్లి అంగన్వాడి 1,2 సెంటర్లలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మోతే నీలరాని, సిడిపిఓ రాధికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లకు ప్రతి ఒక్కరు చిన్నారులను పంపించాలని సెంటర్లలో అందించే పౌష్టికాహారం ద్వారా పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించవచ్చని వివరించారు. సిడిపిఓ రాధిక మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న పాలు, గ్రుడ్డు, బాలామృతం వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు స్పందన, హిమబిందు, అంగన్వాడి టీచర్లు జ్యోతి, లక్ష్మి తో పాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన విద్యార్థినిని కుటుంబసభ్యులకు అప్పగింత



**కమలాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** మండల కేంద్రంలోని కాసింపల్లి గ్రామానికి చెందిన ఎస్ డి హెలీ కుమారుడు ఎస్ డి సాజీద్ (14)స్థానిక ఎం.జె.పి గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు. విద్యార్థి అదృశ్యమైన విషయం గుర్తించి ఎక్కడ వెతికిన దొరకక పోవడంతో ,ఎంజేపీ పాఠశాల ప్రిన్సిపాల్ పిర్యాదు మేరకు సమాచారం అందుకున్న పోలీసులు కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్ ఆదేశాలతో ఎస్ఐ మధు, కానిస్టేబుళ్ల ప్రమోద్, సాంబమూర్తి లు ఆధునిక సాంకేతికతను వినియోగించి బుధవారం ఉదయం అదృశ్యం అయిన విద్యార్థి సాజిద్ ను మధ్యాహ్నం వరకు గుర్తించి సురక్షితంగా కాశింపల్లె లోని అతని తల్లిదండ్రులకు వారి నివాసంలో అప్పగించినట్లు సి ఐ నవీన్ తెలిపారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ




**కమలాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్లే కార్డులు పట్టుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాన్సర్‌ను జెయిద్దాం ఆరోగ్యవంతమైన జీవితం గడుపుదాం అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా నాగరాజు మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించి, ముందస్తు అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే 70 నుండి 90 శాతం వరకు నయం చేసే అవకాశం ఉంటుందన్నారు. 30 ఏళ్లు పైబడిన మహిళలు క్రమం తప్పకుండా రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, పౌష్టికాహారం, వ్యాయామం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రవీందర్, స్టాఫ్ నర్స్ సరిత, టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, ఏ ఎన్ ఎం శశికళ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన సర్పంచ్ సుమిత



**చింతపల్లి, ఫిబ్రవరి 4(నినాదం):** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆ గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పనులను నాణ్యతతో. పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారుల తో అన్నారు. అనంతరం ఆమె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రానికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని,విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి వడ్డించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ అన్నారు. ఏదుల మండల కేంద్రంలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 2,4 వాలంటీర్ల శీతాకాల శిబిరం బుధవారం ఆరవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సామాజిక అవగాహన ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీనీ ఏదుల గ్రామ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వంశీధర్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లు ప్రజల్లో మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, బహిరంగ మలవిసర్జన నియంత్రణ, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ సమతుల్యత, డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. **దేశ యువత యొక్క బాధ్యత, ఓటర్ యొక్క సామాజిక బాధ్యత** వంటి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలోని ప్రతి వార్డులో తిరిగారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి దామ్ సింగ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు యోగపై వివిధ రకాల ఆసనాలు, నిజజీవితంలో ఆరోగ్య కరమైన జీవనాన్ని సంపాదించడానికి యోగా ప్రతినిత్యం ఎలా అభ్యాసనం చేయాలో నేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర, లెక్చరర్ వెంకటస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కప్ మండలస్థాయి పోటీలు



**మహాముత్తారం, ఫిబ్రవరి 04(నినాదం):** సీఎం కప్ మండల స్థాయి పోటీలను మహాముత్తారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో క్లస్టర్ లెవల్‌లో గెలిచిన క్రీడాకారులు మండల స్థాయిలో పోటీపడ్డారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ ఆటలు నిర్వహించగా ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో సర్పంచ్ కొండగొర్ల బాపు, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో నిశాంత్ , ఎంఈఓ రవీందర్ రెడ్డి , ఎస్సై మహేష్ , పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి , అన్ని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ ,ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ముమ్మర చర్యలు



**కోదాడ, ఫిబ్రవరి 4(నినాదం):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామంలో సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ దోమల నివారణకు చర్యలు చేపట్టారు. గ్రామంలో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా కాలువల్లో దోమల మందు పిచికారి చేయించారు. మురుగు ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇంటి పరిసరాలలో మురుగు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపసర్పంచ్ భూక్యా నాగమణి రవి, వార్డు సభ్యులు పానుగోతు రాధాకృష్ణ ,గుగులోతు వస్య తదితరులు ఉన్నారు.

# ర్యాంకులు సాధించి నగదు బహుమతి పొందండి

## మేనేజర్ నాగరాజు



**మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (నినాదం):** ప్రస్తుత సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ర్యాంకులు సాధించి నగదు బహుమతి పొందాలని శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ మడుపు నాగరాజు కోరారు. మంగళవారం త్రిపురారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ ఇన్సూరెన్స్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు ఇవ్వనున్న బహుమతుల విషయమై అవగాహన కల్పించారు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ కామ మండల స్థాయిలో రేకులు సాధించిన వారికి ఐదు లక్షల నుండి పది వేల నగదుబహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే 5 లక్షల బహుమతి పొందచ్చని రెండో స్థానం సాధిస్తే మూడు లక్షలు, జిల్లాస్థాయిలో రెండు లక్షలు నియోజకవర్గ స్థాయిలో లక్ష రూపాయలు సాధించవచ్చని చెప్పారు. మండల స్థాయిలోనూ పదివేల రూపాయలు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా విద్యార్థుల ప్రోత్సహించేందుకు 2.2 కోట్ల రూపాయల వ్యయాన్ని చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు పాండు,శ్రీను, ఉపాధ్యాయులు సత్యనారాయణ నరసింహస్వామి,లక్ష్మీ మాలోతు దశరథ నాయక్,శ్రీనివాస్,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## గొండ్రియల ప్రజలు
## వినూత్న కార్యక్రమానికి
# శ్రీకారం



**కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం):** గోండ్రియాల గ్రామ ప్రజల వినూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కోదాడ సబ్ పోస్ట్ మాస్టర్ కుమార్ అన్నారు. ఆడపిల్ల జన్మిస్తే మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ఎంతోకొంత నగదును డిపాజిట్ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐదుగురి ఆడబిడ్డలు బట్ట దీపనివత,నెల్లూరు ప్రవీణ్య,ఉప్పల అమూల్య ఆకాశ్,మాగి రష్మిక,రాయల మన్విత లకు15,116 రూ .నగదు డిపాజిట్ బాండ్లను వారి తల్లిదండ్రులకు అందజేశారు. సర్పంచ్ లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీఎం కప్ మండలస్థాయి క్రీడల పోటీలు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 4, (నినాదం):** సీఎం మండల స్థాయి క్రీడల పోటీలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ బుధవారం మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాలల మైదానంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్థానిక తహసీల్దార్ రామారావు మాట్లాడుతూ రాబోయే ఒలంపిక్స్ కి భారత క్రీడాకారి ఎక్కువ సంఖ్యలో పాల్గొని భారతదేశానికి ఎక్కువ పథకాలను తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టులను పంపిణీ చేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భవాని, ఎంఈఓ పురుషోత్తం రెడ్డి, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, సీఎం కప్ మండల క్రీడల ఇంచార్జి అర్జున్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, కళ్యాణి, సరావత్ సుల్తానా తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద పద్మశాలి కుటుంబానికి అండగా పద్మశాలి సంఘం



**కమలాపూర్ ఫిబ్రవరి 4 (నినాదం):** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డం ఆగయ్యఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద చేనేత కార్మికుడు ఆగయ్య మృతి చెందగా, భార్య మనమ్మ ఒంటరిగా మిగిలింది. ఆగయ్య కుటుంబాన్ని బుధవారం కమలాపూర్ పద్మశాలి సంఘ నేతలు పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు స్వర్గం రవి అందించిన 5 వేల రూపాయల నగదును పంపిణీ చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్,సంఘ నేతలు పులికంటి రాజేందర్, మెండు రమేష్,తుమ్మ శోభన్ బాబు, బైరి సహదేవ్, కనుకుంట్ల అరవింద్,చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీతోనే.. అభివృద్ధి సాధ్యం

## 21వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాయి ప్రచారం

**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నాగుర్ల ప్రేమ్ సాయి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జమ్మికుంటలో నీలకంఠ వస్త్ర దుకాణంతో సుపరిచితమైన నాగుర్ల కుటుంబానికి చెందిన ఆయనకు స్థానికుల నుంచి మంచి మద్దతు లభిస్తోంది. ఈ సందర్భంగా ప్రేమ్ సాయి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం అధికార పార్టీతోనే సాధ్యమని అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు. 21వ వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును ఆలోచించి వినియోగించుకోవాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా ప్రజల సేవకుడిగా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొంటూ, కాంగ్రెస్ జెండా మున్సిపాలిటీలో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# చల్లా గెలుపునకు ప్రజల పూర్తి మద్దతు

## డివిజన్‌లో బీఆర్ఎస్ హవా.. ఇంటింటా పెరుగుతున్న కారు గుర్తు జోరు.. అభివృద్ధే లక్ష్యంగా ప్రజల్లోకి నాయకులు

## 50 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి చల్ల రవీందర్ రెడ్డికి నీరాజనాలు

**రామగుండం, ఫిబ్రవరి 04 (నినాదం)**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా రవీందర్ రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. “మీ ఓటే మీ భవిష్యత్తు” అనే నినాదంతో ఇంటింటా తిరుగుతూ నాయకులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. డివిజన్ ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పరిష్కారాల దిశగా ముందుకు సాగుతున్నామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పులను గుర్తు చేశారు.

**అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌కు బలం**

రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు – ప్రతి అంశంలో స్పష్టమైన ప్రగతి: డివిజన్‌లో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి కీలక అంశాల్లో చేసిన కృషిని ప్రజలకు వివరించారు. సమస్యలు ఉన్న చోట తాము వెనక్కి తగ్గలేదని, ప్రజల అవసరాలే తమ పాలనకు దిశానిర్దేశమని నాయకులు తెలిపారు. మరోసారి అవకాశం ఇస్తే 50 వ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.





**సంక్షేమం , అభివృద్ధి = బీఆర్ఎస్ పాలన**

ప్రజల మద్దతే గెలుపు లక్ష్యం

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చల్ల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో స్థానికంగా కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలు ఓటు వేసేముందు ఆలోచించాలని, అభివృద్ధిని కొనసాగించాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.





## బెంద్రం ఇంటింటి ప్రచారం

# మద్దతుగా నిలుస్తున్న సబ్బండ జనం

## వార్ వన్ సైడే అంటున్న 23వ డివిజన్ ప్రజలు

## రాజన్నకు తమ్ముడిగా రాజిరెడ్డికి నీరాజనాలు

**రామగుండం, ఫిబ్రవరి 04(నినాదం):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి బెంద్రం రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రగతి నగర్ ప్రాంతంలో ఆయన చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారాలపై స్పష్టమైన హామీలు ఇస్తున్నారు. మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి కీలక అంశాలపై తన ప్రణాళికలను ప్రజలకు వివరించారు. స్థానికంగా ఉన్న పరిచయాలు, సేవాభావం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం వల్ల ఆయనపై విశ్వాసం పెరుగుతోందని నిత్య ప్రచారమే చెబుతోంది. మహిళలు,



యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్న రాజిరెడ్డి ప్రచారం కొనసాగుతుండటంతో, 23వ డివిజన్‌లో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకంలో ముందుకెళ్లే సొంత తమ్ముడిగా భావించిన డివిజను ప్రజలు రాజిరెడ్డికి నీరాజనాలు పలుకుతున్నారు.

## నిజాయితీ నాయకత్వానికి

# 20వ వార్డు ప్రజల అండ

## ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉషా సతీష్ రెడ్డి





**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం):**

జమ్మికుంట మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్రం ఉషా సతీష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. బుధవారం ఆమె భర్త ఎర్రం సతీష్ రెడ్డితో కలిసి కొత్తపల్లి ఏరియాలో విస్తృత ప్రచారం నిర్వహించగా, కాలనీ ప్రజలు ఆదరించి ఆశీర్వదించారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నాయకుడు ఎర్రం సతీష్ రెడ్డి సేవలను గుర్తించి, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆయనకు జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆయన సతీమణి ఉషా సతీష్ రెడ్డి 20వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే తమ బలమని, గెలిపిస్తే మున్సిపాలిటీలో అడుగుపెట్టి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. కాలనీల్లో లభిస్తున్న ఆదరణ తమకు విజయంపై నమ్మకం కలిగిస్తోందని తెలిపారు.



# అభివృద్ధే ధ్యేయం...సంక్షేమమే లక్ష్యం

## ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ బిడ్డగా సేవచేస్తా

## 29వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల రాజు విస్తృత ప్రచారం

**జమ్మికుంట, ఫిబ్రవరి04 (నినాదం):**

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రజలకు నిరంతరం సేవలందిస్తానని 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాచర్ల రాజు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రజల ఆశీర్వాదాలు కోరారు.ఈ సందర్భంగా మహిళలు తమ ఇంటి బిడ్డగా మాచర్ల రాజును ఆదరించి సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకున్న రాజు, ప్రతి ఒక్కరి నమ్మకానికి తగ్గట్టు పనిచేస్తానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మాచర్ల రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు వంటి



పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.29వ వార్డులోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మార్కెట్ పునరుద్ధరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజలందరూ తమ ఇంటి బిడ్డగా ఆదరించి, అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని మాచర్ల రాజు కోరారు.



## సేవే నినాదం...

# అభివృద్ధే లక్ష్యం

## సమస్యలపై అవగాహన,పరిష్కరించాలనే తపన

## ప్రజాసేవకు స్వప్న ఆనంద్ బాబు పయనం

## 60 వ డివిజన్‌లో కాంగ్రెస్ విజయం దిశగా అడుగులు

**రామగుండం ఫిబ్రవరి 04 (నినాదం):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 60 వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వప్న ఆనంద్ బాబు రోజురోజుకీ ప్రజల విశేష మద్దతు సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగుతున్న ఆయన ప్రస్థానం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. ప్రజల నాడి పట్టుకున్న నాయకత్వం 60 వ డివిజన్‌లో స్వప్న ఆనంద్ బాబు పేరు చెప్పగానే ప్రజల్లో విశ్వాసం కనిపిస్తోంది. ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలను వినడం, పరిష్కారానికి కృషి చేయడం వల్ల ఆయనకు డివిజన్‌లో మంచి పేరు ఏర్పడింది. డివిజన్ అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యం మౌలిక వసతుల మెరుగుదల, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి అంశాలను ప్రధాన అజెండాగా చేసుకుని స్వప్న ఆనంద్ బాబు ముందుకు సాగుతున్నారు. 60 వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా మార్చడమే నా లక్ష్యం” అని ఆయన స్పష్టం చేస్తున్నారు.



**స్వప్న ఆనంద్ బాబు కే మా ఓటు'ప్రజల నినాదం**


డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో “స్వప్న ఆనంద్ బాబు కే మా ఓటు”అనే నినాదాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఆయనకు ఉన్న మంచి పేరు, నిస్వార్థ సేవా దృక్పథం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు.60 వ డివిజన్‌లో మార్పుకు సంకేతాలు ప్రజల విశ్వాసం, కాంగ్రెస్ పార్టీ బలమైన మద్దతుతో స్వప్న ఆనంద్ బాబు విజయ దిశగా దూసుకుపోతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 60 వ డివిజన్‌లో ఈ ఎన్నికలు అభివృద్ధికి మైలురాయిగా నిలవనున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

NINADAM CINEMA

## ప్రేమలు సీక్వెల్

# ఆగిపోలేదు

మలయాళ సెన్సేషనల్ హిట్ 'ప్రేమలు' చిత్రానికి సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. 'ప్రేమలు 2' అంటూ ఈ సీక్వెల్ రాబోతుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట రద్దయిందంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై చిత్రబృందం తాజాగా స్పందిస్తూ.. ఈ ప్రాజెక్ట పూర్తిగా నిలిచిపోలేదని కేవలం తాత్కాలికంగా వాయిదా పడిందని స్పష్టం చేసింది. 2024 ఏప్రిల్‌లో ఎంతో గ్రాండ్‌గా ప్రకటించిన ఈ సీక్వెల్‌ను 2025లో ఏడాది విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ,



ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇది 2026 సమ్మర్‌కి పోస్ట్‌పోన్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. మరోవైపు చిత్ర దర్శకుడు గిరీష్ ప్రస్తుతం మమితా బైజు, నివిన్ పాలీలతో కలిసి 'బెత్లెహెం కుటుంబ యూనిట్' అనే మరో ప్రాజెక్టలో బిజీగా ఉండటం కూడా ఒక కారణమని తెలుస్తుంది. తెలుగులో ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, చిత్ర నిర్మాణ సంస్థ 'భావన స్టూడియోస్' నుండి ఈ పుకార్లపై ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.



## చిరు మూవీలో

# సారా అర్జున్



మన శంకర వరప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ష గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపికగా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ–ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

# తక్షకుడిగా వస్తున్న ఆనంద్ దేవరకొండ

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'తక్షకుడు'. గతంలో 'మిడిల్ క్లాస్ మెలోడీస్' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాన్ని అందించిన దర్శకుడు వినోద్ అనంతోజు, ఆనంద్ దేవరకొండ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా టీజర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. టీజర్ చూస్తుంటే ఇది పక్కా రివెంజ్ డ్రామాగా కనిపిస్తోంది. పెళ్లయిన రోజే తన కుటుంబాన్ని కోల్పోయి, తీవ్ర గాయాలతో అడవిలో పడి ఉన్న యువకుడిని స్థానికులు కాపాడటం, ఆ తర్వాత తన పతనానికి కారణమైన వారిపై అతను తీర్చుకునే ప్రతీకారమే ఈ చిత్ర కథాంశమని అర్థమవుతోంది. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ మునుపెన్నడూ లేని విధంగా చాలా ఇంటెన్స్ మరియు సీరియస్ లుకలోకనిపిస్తున్నారు. ఆయన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. ఇక 'లాపతా లేడీస్' ఫేమ్ నితాన్షీ గోయల్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, కాలకేయ ప్రభాకర్ కీలకమైన నెగటివ్ రోల్‌లో నటిస్తున్నారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగుతో పాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787